ANDHRA JYOTI VIJAYAWADA, Regd No. H/VJ 37

193093

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones 74212· 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

నంపుటి 14
నంచిక 186

విజయవాడ, జనవరి 7, 1974 సోమవారం

4 పేజీలు
18 పైసలు

File Copy
Dept. of Information & Public Relations, W.B.

గాలిలోపయనించే కార్లు

హూన, జనవరి 6— అమెరికా, పశ్చిమయూరప్, జపాన్‌లలోని పట్టణాలలో పెట్రోల్‌తో పనిచేసే కారులకు బదులు గాలిలో ప్రయాణంచేసే కార్లను సమీప భవిష్యత్తులో ప్రవేశపెట్టనున్నారని తెలుస్తున్నది. ఈ కార్ల రాకపోకల నిర్వహణకు కంప్యూటర్స్‌ను ఉపయోగిస్తారు.

చిట్టి చిట్టి బిస్కట్లు చిట్టి పాపలకు ముచ్చట్లు
కారవెల్లి పాలు బిస్కట్లు కరకరలాడే బిస్కట్లు
ampro
ఆంప్రో వారి చిట్టీ చిట్టీ
నూతన సృష్టిలోనే యున్నది
బాలలకు మంచి పుష్టి
AMPRO FOOD PRODUCTS, Hyderabad-39.

125 కోట్ల వ్యయంతో కాకినాడలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు ప్రతిపాదన

కేంద్రప్రభుత్వం అనుమతికి ఎదురు చూస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, జనవరి 6—

విశాఖపట్టణంలో 30 లక్షల టన్నుల ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ కార్యక్రమం ఈ సంవత్సరం ఏప్రిల్‌నుంచి వేగంగా జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటించారు.

కాకినాడలో 125 కోట్ల వ్యయంతో ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పే ప్రతిపాదన కలదని, కేంద్రం అనుమతి కోసం ఎదురు చూస్తున్నామని ఆయన వెల్లడి చేశారు.

కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ నిర్మాణ పథకాలకు అవసరమైన ఆర్థిక కేటాయింపులు తదితర అంశాలపై సంప్రతింపులకు ఈ నెలలో కేంద్ర ఉక్కు గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి వస్తున్నారని వెల్లడించారు.

కాకినాడలో 125 కోట్ల రూపాయలతో ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పే ప్రతిపాదన కలదని, ఈ ఫ్యాక్టరీ స్థాపనకు కేంద్రం అనుమతి అవసరమని, అందుకోసం ఎదురు చూస్తున్నట్టు కూడా ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఆంధ్రలో కాని తెలంగాణాలోకాని నక్సలైట్ ఉద్యమానికి నిరుద్యోగ సమస్య మూలమని శ్రీ వెంగళరావు జిల్లా పరిషత్ సమావేశంలో పేర్కొన్నారు.

ఈ సమస్య పరిష్కారానికి ఉద్యోగావకాశాలను ఇతోధికంగా పెంచడానికి కృషి చేయాలని ఆయన వివరించారు.

సంవత్సరంలో మొత్తం 1500 మందికి ఆరు సూత్రాల పథకం ఉద్యోగాలు కల్పించగలవని, కాని ఒక పరిశ్రమవల్లనే 1500 మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఆయన అన్నారు.

విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో రెండు రోజుల పర్యటనపై ముఖ్యమంత్రి ఇక్కడకు వచ్చిన సందర్భంగా బ్రహ్మాండమైన స్వాగతం లభించింది.

గ్రంథాలయోద్యోగులకు ప్రభుత్వోద్యోగుల స్థాయి

మంత్రి డాక్టర్ సి హెచ్. దేవానందరావు హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 6— గ్రంథాలయోద్యోగులకు పరిగా జీతాలు అందడంలేదని తమకు పెక్కు విజ్ఞప్తులు అందుతున్నాయని. ఈ సమస్యకు పరిష్కారం వారిని ప్రభుత్వోద్యోగులుగా చేయడమేనని, ఇందుకు తాము తప్పక కృషిచేయగలమని గ్రంథాలయాలు. విలాసయాత్రల శాఖ మంత్రి డాక్టర్ సి హెచ్. దేవానందరావు నేటి ఉదయం ఇక్కడ ప్రెస్‌క్లబ్ పక్షాన సద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు.

సమావేశానికి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు శ్రీ వెంగలేటి విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు.

దేవాలయాలు ఎంత ముఖ్యమో గ్రంథాలయాలు అంతముఖ్యమని, వీటి అభివృద్ధికి తాము శాయశక్తులా కృషి చేస్తామని చెప్పారు.

ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ గ్రంథాలయానికి 5000 రూపాయల సహాయాన్ని ఆయన ప్రభుత్వం తరపున యివ్వగలమని వాగ్దానం చేశారు.

టూరిజం అభివృద్ధి

రాష్ట్రంలో ప్రతి జిల్లాలోను చారిత్రక ప్రాధాన్యంగల స్థలాలు పెక్కువున్నాయని. నిధులు తక్కువగా వున్నప్పటికీ, కేంద్రం సహాయంతో వీటి అభివృద్ధికి పాటుపడతామని శ్రీ దేవానందరావు ప్రకటించారు.

మంగినపూడి రేవును ఇప్పటికే ఎంతో వ్యయంతో అభివృద్ధిచేయడం జరుగుతున్నదని, విజయవాడ చుట్టుప్రక్కల ప్రాంతాలను కూడా టూరిజంకేంద్రంగా చేసేప్రయత్నం చేస్తామని ఆయన అన్నారు.

విజయవాడలో టూరిస్ట్ హోమ్ నిర్మాణ ప్రతిపాదనను మరల వెలుగులోకితెచ్చి, అది రూపం దరించేట్టు చూస్తామని మంత్రి పేర్కొన్నారు. విజయవాడలోని మినీ బస్ పునరుద్ధరణకు తగుచర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు.

జర్నలిస్టుల టూర్‌లు

విలాస యాత్రా కేంద్రాల అభివృద్ధికి తగు సూచనలు చేసేందుకు జర్నలిస్టుల టూర్‌లు ఏర్పాటుచేస్తామని డాక్టర్ దేవానందరావు చెప్పారు. ఇతర దేశాలవలె ఇక్కడ కూడ ఆయా స్థలాల ప్రాముఖ్యతను ప్రచారంచేయడానికి, వాటిని ఆకర్షణీయంగా రూపొందించడం అవసరమని మంత్రి స్పష్టంచేశారు.

తొలుత మంత్రికి ప్రెస్‌క్లబ్ కార్యదర్శి శ్రీ అంబటి ఆంజనేయులు స్వాగతం పలుకుతూ, ప్రెస్‌క్లబ్ గ్రంథాలయానికి తోడ్పడాలని కోరారు. శ్రీ బి. ఎస్. బంగారయ్య సమర్పించిన మరొక మెమొరాండంలో విజయవాడ ప్రాంతాన్ని టూరిస్టుకేంద్రంగా అభివృద్ధి పరచవలసిన అవశ్యకతను పేర్కొన్నారు.

శ్రీ ఎ. ఆంజనేయులు వందన సమర్పణ చేశారు.

శ్రీమతి గాంధీ, శ్రీ కామరాజ్ సమావేశం

శ్రీ పి రామమూర్తి ఏర్పాటు చేసినటు అన్నాడి ఎం కె. నాయకుని వెల్లడి

మద్రాసు జనవరి 6— తమిళనాడులో ఎన్నికల విషయంలో ఒక అవగాహనకు రావడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ కె కామరాజ్ మధ్య ఒక సమావేశం ఏర్పాటుచేయడంతో వెనకనుంచి కథ నడిపించింది మాజీముఖ్యమంత్రి శ్రీ పి రామమూర్తి అని అన్నాడి ఎం కె నాయకుడు శ్రీ కె. మహాలింగమ్ చెప్పాడు

ఇక్కడికి సమీపంలోని తిరువన్ మియూర్‌వద్ద పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ మహాలింగమ్ ప్రధాని శ్రీమతి గాంధీ విజ్ఞప్తిపై శ్రీ రామమూర్తి శ్రీ కామరాజ్‌తో సమావేశాన్ని ఏర్పాటుచేశారని పేర్కొన్నారు

కాలిఫోర్నియాలో ఒకని అరెస్ట్

పెయిర్‌ఫీల్డ్, (కాలిఫోర్నియా) జనవరి 6—బ్రిటన్‌లోనికి ప్రేలుడు ఆయుధాలు, మందుగుండు సామగ్రి అక్రమ రవాణా చేయడానికి కుట్రపన్న ఆరోపణపై గూఢచారి పోలీసులు ఒక యువకుని అరెస్టు చేశారు.

పెరరిస్టుగా అనుమానింది ఒక అమెరికన్ పౌరుడు, ఇరువురు యువకులను లండన్‌లో అరెస్టు చేసిన సంఘటనకు దీనికి సంబంధం వున్నట్టు తెలుస్తున్నది.

లంఖణం పరమౌషధం

న్యూఢిల్లీ, జనవరి 6— ఉదరకోశంలోని అల్సర్ ఆస్థమా, డయాబిటిస్ వంటి వ్యాధుల చికిత్సకు నిపుణుని పర్యవేక్షణలో "సుదీర్ఘ ఉపవాసం పాటించడం సత్ఫలితాలను ఇస్తుందని ప్రముఖ సోవియట్ న్యూరోపేథియాలజిస్టు వెల్లడించారు.

ఈ పద్ధతి వ్యాధి చికిత్సకు షాక్ థెరెపీ వలె పని చేస్తుందని ఆయన అన్నారు.

మానసిక ఉద్రిక్తతతో కూడిన పూర్తి లంఖణంవల్ల దీర్ఘకాల వ్యాధులను తగ్గించవచ్చునని ఆయన అన్నారు.

ఎరువుల పరిస్థితిపై చర్చకు 20 న అధికార, అనధికారుల సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6— రాష్ట్రంలో ఎరువుల పరిస్థితిని చర్చించడానికి అధికారులు, అనధికారుల సమావేశం 20 వ తేదీన ఏర్పాటు చేస్తున్నట్టు ఉపముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి తెలియచేశారని శాసనమండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్య నేడు ఒక ప్రకటన చేశారు.

రాష్ట్రి అవసరాలకు సరిపోయే విధంగా ఎరువుల సరఫరాను కోరుతూ రాష్ట్ర శాసన సభ్యుల బృందాన్ని ప్రధాన మంత్రి వద్దకు పంపించాలని శ్రీ రోశయ్య ఉపముఖ్యమంత్రిని కోరారు.

బీహార్, పంజాబ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో ఎరువుల కొరతగాని, అధికధరలు కాని లేవు. అదేవిధంగా పొరుగు రాష్ట్రాలైన ఒరిస్సా, తమిళనాడులలో మనం ఎదుర్కొంటున్న పరిస్థితి లేదు. మన రాష్ట్రానికి మాత్రం ఎరువుల సప్లైలు, పంపిణీఏర్పాట్లు అధ్వాన్నంగావున్నాయి. అధిక ధరలు తెల్లించవలసి వస్తున్నదని శ్రీ రోశయ్య విమర్శించారు.

ఏప్రిల్ నుంచి ఉక్కుఫ్యాక్టరి నిర్మాణం పని త్వరితగతిని జరుగగలదని వెల్లడి

మహారాష్ట్ర - కర్ణాటక సరిహద్దు వివాదం

సత్వర పరిష్కారంపట్ల ప్రధాని ఆత్రుత

బిల్లి (బీజాపూర్ జిల్లా) జనవరి 6— ఇటీవలే కన్నడ వ్యతిరేక ఆందోళనలు జరిగిన మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలైన కొల్హాపూర్, సంగ్లి, మిరాజ్ మొదలైన పట్టణాలను జనవరి ఏడవతేదీన పంద్రర్పుండడానికి సంకల్పించుకున్న కర్ణాటక వార్షమెంటు సభ్యులు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితి దృష్ట్యా తమ ఆలోచనను విరమించుకోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ వారికి సూచించినట్టు తెలుస్తున్నది.

కర్ణాటక ఎం. పి. ల సంఘం కన్వీనర్ శ్రీ ఎస్. బి. పాటిల్‌కు ఒక సందేశం పంపుతూ మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దు వివాదాన్ని సాధ్యమైనంత త్వరలో పరిష్కరించడానికి తాము, కేంద్ర హోం మంత్రి ఆత్రుతతో వున్నట్టు తెలియజేశారు.

కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీల విభేదాలు

పరస్పరం ఆరోపణలు

న్యూఢిల్లీ, జనవరి 6— ఇండియా కు రష్యా చేస్తున్న ఆర్థిక సహాయంపట్ల మార్క్సిస్టు పార్టీకి, కమ్యూనిస్టు పార్టీకి ఇటీవల కొంతకాలం నుంచి అభిప్రాయ భేదాలు వున్నాయి, అయితే, ఈ రెండు పార్టీల మధ్య సంబంధాలు మెరుగుపడే అవకాశాలు మరింతగా సన్నగిలిపోయినట్టు అభిజ్ఞవర్గాలు పేర్కొన్నాయి.

కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రిక "న్యూయేజ్" సంపాదక వ్యాసం వ్రాస్తూ, మార్క్సిస్టు పార్టీపై తీవ్రమైన ఆరోపణలు చేసింది. "ఒక విజ్ఞానానికి మొగ్గుచూపడం కాదు; రెండు వాల్కల దోరణిలో వ్యవహరిస్తున్నది" అన్న సంపాదక వ్యాసంలో ఆ పత్రిక అలా వ్రాసింది.

"మార్క్సిస్టు పార్టీ సోవియెట్ వ్యతిరేక విధానం, చీలికవాదంతో అవతరించింది, ఆ పార్టీ ఇటీవల ప్రకటించిన సిద్ధాంతాలు, తీర్మానాలు ఈ సత్యాన్నే నిరూపిస్తున్నాయి" అని వ్రాసింది.

న్యూయేజ్ పత్రిక ఇంకా ఇలా పేర్కొన్నది:

1971 లో భారత, సోవియెట్ దేశాల మధ్య కుదిరిన చరిత్రాత్మకమైన ఒప్పందం పట్ల మార్క్సిస్టు పార్టీ తొలుత చూపించిన వైఖరి, బంగ్లాదేశ్ విమోచన కృషిలో సోవియెట్ పాత్రను ఆ పార్టీ విమర్శించడం ఇంకా మేము మరిచిపోలేదు.

ఇది ఇలా వుండగా ఇండో-సోవియెట్ ఒప్పందం పట్ల, ఈ రెండు దేశాల మధ్య ఇటీవల కుదిరిన ఆర్థిక ఒప్పందాలపట్ల తమ వైఖరి స్పష్టంగానే వున్నదని మార్క్సిస్టు పార్టీ విదితంచేసినట్టు ఆ పార్టీ కిసన్సభాధ్యక్షుడు వెల్లడి చేశారు.

ప్రగతి పార్టీలోని వివిధ వర్గాలకు సీట్ల కేటాయింపు

ఒరిస్సా అసెంబ్లీ ఎన్నికలలో

భువనేశ్వర్, జనవరి 6— ఫిబ్రవరి 24 న జరిగే ఎన్నికలలో ఒరిస్సా అసెంబ్లీలోని 147 స్థానాలలో కొన్నిటిని తప్ప మిగతా అన్ని స్థానాలను ప్రగతి పార్టీ, ఉత్కళ్ కాంగ్రెస్, స్వతంత్ర పార్టీలకు కేటాయించింది.

వీటిలో 53 స్థానాలను స్వతంత్ర పార్టీకి, 35 స్థానాలను ఉత్కళ్ కాంగ్రెస్‌కు కేటాయించినట్టు ప్రగతిపార్టీ అధ్యక్షులు శ్రీబిజూ పట్నాయక్ పత్రికలవారికి చెప్పారు.

ఆహార పదార్థాలు కల్తీచేసేవారికి కఠిన శిక్షలు: మంత్రి శ్రీ రాజమల్లు హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 6—

ఆహారపదార్థాలు, ఔషధాలు, కాస్మెటిక్స్, భాద్యతైలాలు, ఇతర వస్తువులు కల్తీచేసేవారిపై ప్రభుత్వం కఠినచర్యలు గైకొంటుంది.

ఇట్టి నేరాలకు విధించే శిక్షలను మరింత తీవ్రతరం చేసే చర్యలు తయారీలో వున్నాయని వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి శ్రీ కె. రాజమల్లు నేటి ఉదయం పత్రికా విలేకరుల సమావేశంలో ప్రకటించారు

ప్రజల ఆరోగ్యానికి భంగంకలిగించే కల్తీచేసే సంఘటనల పెరుగుదలపట్ల మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. కల్తీ గురించి కల్తీచేసేవారి గురించి ప్రజలనుంచి ఫిర్యాదులను స్వీకరించడానికి అట్టివారిపై చర్యలు గైకొనడానికి రాష్ట్రరాజధానిలోను, జిల్లాలలోను ప్రత్యేక విభాగాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు.

నూనెమిల్లులు, హోటల్స్ కలంచేసే అవకాశాలున్న ఇతర సంస్థలపై ఆకస్మికదాడి చేసి తనిఖీ చేయడానికి ఒక ఫ్లయింగ్ స్క్వాడ్‌ను నెలకొల్పనున్నట్టు కూడా ఆయన చెప్పారు.

మిల్లర్లు వర్తకులలో అధిక సంఖ్యాకులు ఇట్టి నేరాలకు బాధ్యులుకారని అంగీకరిస్తూనే అయితే కొద్దిమంది చేసిననేరాలు కూడా అందరికీ చెడు పేరు తెస్తాయని ఆయన అన్నారు.

ఆహారపదార్థాలు కొనేటపుడు అప్రమత్తంగా వుండాలని, కల్తీ జరిగినట్టు ఏ మాత్రం అనుమానం కలిగినా అధికారులకు తెలియజేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మంత్రి ఇటీవల జరిపిన రెండు ఆకస్మికదాడులలో నూనె కల్తీకి పాల్పడినట్టు ఋజువైన రెండు మిల్లులను మూసివేయించారు. ఈ నేరానికి పాల్పడినవారిని విర్బంధించారు.

వేడుకనగ, సుప్పలనూనెలో కొంతమంది బ్రహ్మదండి. పిచ్చికుసుమాల నుంచి తీసిన నూనెతో కల్తీ చేస్తున్నట్టు బయటపడింది మంత్రి చెప్పారు. ఇట్టి నూనె స్వీకరించిన వారి ఆరోగ్యం దెబ్బతింటుంది వ్యాధులు సంక్రమిస్తాయి.

గోధుమ ఉత్పత్తిలో లూధియానా జిల్లా అగ్రస్థానం

న్యూఢిల్లీ, జనవరి 6— కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించిన విస్తృత వ్యవసాయాభివృద్ధి కార్యక్రమం పథంగా గోధుమ ఉత్పత్తి విషయంలో పంజాబులోని లూధియానా జిల్లా ప్రపంచ దేశాలలో అధికత్వం సాధించడం జరిగిందని ప్రాజెక్ట్స్ డాయిట్ కమీషనర్ డాక్టర్ హెచ్. పి. శ్రీవాస్తవ ఒక పత్రంలో తెలియజేశారు.

తమిళనాడులోని తంజావూరు జిల్లాలో వరి ఉత్పత్తి 1960—61 లో వదిలక్షల 35 వేల టన్నులు వుండగా ఈ కార్యక్రమం ప్రవేశపెట్టడంవల్ల 1972—73 నాటికి 20 లక్షల టన్నులకు పెరిగింది.

సమాజ శ్రేయస్సుకు ప్రభుత్వం కృషి

క్లబ్బులు తోడ్పడాలని రాష్ట్రపతి హితవు

మద్రాసు, జనవరి 6— సమాజ శ్రేయస్సుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ఉన్నత వర్గాలకు చెందిన క్లబ్బులు తగిన విధంగా తోడ్పడాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు ఉద్బోధించారు.

ఇక్కడి కాస్మోపాలిటన్ క్లబ్ ఉత్సవాలలో పాల్గొంటూ రాష్ట్రపతి, కేవలం ఉన్నత వర్గాలవారి కాలక్షేపానికికాకుండా విస్తృత సాంఘిక ప్రయోజనాలకు సాధనాలుగా పని చేయాలని అన్నారు.

సాంఘిక సేవకు హద్దులు, పరిమితులు లేవు. క్లబ్బులు తమ సామూహిక కార్యకలాపాలు కొనసాగిస్తూనే, పేదలకు ఉచిత వైద్య సౌకర్యాలు మొదలైనవి కల్పించవచ్చునని శ్రీ గిరి అన్నారు.

న్యూఢిల్లీ, జనవరి 6— 1,75,000 టన్నుల కిరోసిన్‌తో ఒక సోవియెట్‌నౌక నిన్న కరాచీ చేరింది.

హైస్పీడ్ డీజిల్‌తో ఒకనౌక వచ్చే వారం కరాచీ వస్తుందని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

డాక్టర్ కిసింజర్-డయాన్ ఒప్పందం

సైన్యం ఉపసంహరణ విషయమై ఇజ్రాయెల్ ప్రతిపాదనపై

వాషింగ్టన్, జనవరి 6— జనీవాలో శాంతి చర్చలలో ఇజ్రాయెల్ చేయవలసిన సైనిక దళాల తొలగింపు ప్రతిపాదన గురించి అమెరికా విదేశాంగ మంత్రి కిసింజర్, ఇజ్రాయెల్ రక్షణ మంత్రి మోషేదయాన్ ఒక ఒప్పందానికి వచ్చారు.

విదేశాంగశాఖ కార్యాలయంలో నాలుగు గంటల చర్చల తరువాత విలేకరులతో మాట్లాడుతూ దయాన్ ఇలా అన్నారు.

"నేను మాదేశం పెరుగుతున్నాను. ఇజ్రాయెల్ మంత్రివర్గం నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలు రూపొందించగల నీతితో మేము వున్నాము."

తమ ప్రతిపాదనలను జనీవా సమావేశంలో సమర్పించడానికి దీర్ఘకాలం పట్టకపోవచ్చునని ఆయన ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు

అమెరికా, ఇజ్రాయెల్ వైఖరులు సన్నిహితంగావున్నాయని కిసింజర్ చెప్పారు.

జనీవా సంప్రతింపుల ప్రగతి

జనీవా శాంతిసంప్రతింపులలో ఈజిప్టు ఇజ్రాయెల్ ప్రతినిధులు సూయెజ్ ప్రాంతం నుంచి సేనలను వెనుకకు తొలగించడానికి సంబంధించి పెక్కు సాంకేతిక సమస్యలను పరిష్కరించినట్టు దౌత్యవర్గాల ద్వారా తెలుస్తున్నది.

పది రోజులలో ఒప్పందం తుదరవచ్చునని కయిరోలోని అధికారులు చెప్పారు.

యుద్ధవిరమణ అమలు జరగడంలేదు

సూయెజ్ ప్రాంతంలో యుద్ధవిరమణ ఏ మాత్రం అమలు జరగడంలేదని శాంతి పర్యవేక్షక బృందం అధికారి భద్రతాసమాచారికి సమర్పించిన నివేదికలో వివరించారు. యుద్ధ విరమణ పునరుద్ధరణకు తన ప్రయత్నాలు విఫలమైనవని ఆయన అన్నారు.

సూయెజ్ ప్రాంతం పరిస్థితినిబట్టి చూడగా పరిష్కారం కుదిరేవరకు ఉద్రిక్తత కొనసాగించాలని ఈజిప్టు సంకల్పించినట్టు కానవస్తున్నది.

యూనివర్శిటీల చట్టం సవరణ

విశ్వవిద్యాలయాల సిండికేట్, సెనెట్

మధ్య బొంబాయిలో బాష్పవాయు ప్రయోగం

బొంబాయి, జనవరి 6 — మధ్య బొంబాయిలోని వార్లి వద్ద రాస్తు దువుతున్న గుంపును చెదరగొట్టడానికి పోలీసులు నేడు బాష్పవాయువు ప్రయోగించారు.

ఈ సంఘటనను రాజకీయ స్పర్థలే కారణమని పోలీసులు చెప్పారు.

అల్లరి మూకలను చెదరగొట్టడానికి పది నుంచి 15 బాష్పవాయువు తూటాలను ప్రేల్చినట్టు పోలీసులు తెలియజేశారు.

ఢిల్లీ, బెల్గ్రేడ్‌ల మధ్య ఉన్నతస్థాయి చర్చలు

బెల్గ్రేడ్, జనవరి 6— ఇండియా-యుగోస్లావియా దేశాల మధ్య ఆర్థిక సహకారానికి సంబంధించిన చర్చలు నేడు వ్యాపార సరళిలో ప్రారంభమయ్యాయి. భారత వాణిజ్య మంత్రి ప్రొఫెసర్ డి. పి. ధరోపాధ్యాయ నాయకత్వంలో ఉన్నత స్థాయి భారత ప్రతినిధివర్గం ఇక్కడకు వచ్చిన వెంటనే ఈ సంభాషణలు మొదలయ్యాయి.

ఇండియా-యుగోస్లావియా ఆర్థిక సహకార సంయుక్త సంఘం ఆధ్వర్యంలో జరిగిన మొట్టమొదటి సంభాషణలలో ఉభయ దేశాల మధ్య వస్తువుల మార్పిడి, పారిశ్రామిక సహకారంపై చర్చలు జరిగాయి.

రెండు దేశాల నడుమవున్న సౌహార్ద, స్నేహ సంబంధాలకు తగినట్లుగా ఇండియా, యుగోస్లావియాలు ఆర్థిక సహకార విస్తృతికి గట్టికృషి చేయాలని ప్రతినిధివర్గాలు రెండూ సూత్రప్రాయంగా అంగీకరించినట్టు తెలుస్తున్నది.

అమెరికాలో పుష్కలంగా పెట్రోల్

టెహరాన్, జనవరి 6— ఐదవ పెద్దదైన పెట్రోలు ఉత్పత్తిచేసే దేశాలు ధరలు హెచ్చించడంవల్ల అమెరికాలో షేల్ పెట్రోల్ లాభదాయకంగా పరిణమించింది.

గ్రీన్‌నది ప్రాంతంలోని షేల్‌లో పెట్రోల్, మొత్తం పశ్చిమాసియాలోకంటె హెచ్చుగావున్నదని టీహ్రాన్ యూనివర్శిటికి చెందిన డాక్టర్ షబ్ చెప్పారు.

నాలుగైదు సంవత్సరాలలో ఇక్కడ రోజుకు బిలియన్ బ్యారెల్స్ పెట్రోల్ ఉత్పత్తి అవుతుందని ఆయన చెప్పారు.

ఆహారోత్పత్తి హెచ్చింపు

ఆర్థిక చిక్కుల తొలగింపుకు మార్గమని ఆర్థికవేత్త సూచన

న్యూఢిల్లీ, జనవరి 6— ప్రస్తుత ఆర్థిక చిక్కులను అధిగమించడానికి మరింత హెచ్చుగా ఆహారోత్పత్తి, వ్యవసాయోత్పత్తుల ఎగుమతుల హెచ్చింపు ద్రవ్య సరఫరాలపై అంకుశం, క్రమబద్ధమైన పన్నుల విధింపు పద్ధతి అవసరమని ప్రసిద్ధ ఆర్థికవేత్త కొలిన్ క్లార్క్ సూచించారు.

భారత లిబరల్ గ్రూప్ ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ వ్యవసాయ కార్యక్రమాల విస్తరణకు, సమర్థవంతమైన రవాణా వ్యవస్థ, వ్యవసాయోత్పత్తుల ఎగుమతి ముఖ్యమని ఆయన అన్నారు.

సరిహద్దు వివాదాలకు చర్చల ద్వారా పరిష్కారం

—రాష్ట్రాలకు ప్రెసిడెంట్ గిరి విజ్ఞప్తి

మద్రాసు, జనవరి 6— రాష్ట్రాలు తమ సరిహద్దు వివాదాలను స్నేహపూర్వక వాతావరణంలో చర్చలద్వారా పరిష్కరించుకోవాలి, అలాకాని పక్షంలో అది దేశానికి దుర్దినం కాగలదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు ఉద్ఘాటించారు.

కాస్మోపాలిటన్ క్లబ్ శత జయంత్యుత్సవాల సందర్భంలో ప్రసంగిస్తూ, సరిహద్దు తగాదాలపై రైళ్ళను, బస్సులను, భవనాలను తగులబెట్టడంవల్ల ఆయన బాధ వ్యక్త పరచారు. వాటిని ధ్వంసంచేయడమంటే ప్రజలు తమ ఆస్తులను తామే ధ్వంసంచేసుకొనడమే కాగలదని ఆయన అన్నారు.

"రాష్ట్రాలు విజ్ఞతతో వ్యవహరించి, ఇటువంటి చిన్న తగాదాలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకొనగలరని ఆశిస్తున్నాము"అని రాష్ట్రపతి చెప్పారు.

"మద్రాసీ"నని చెప్పుకొనడానికి తాను గర్విస్తున్నానని, మద్రాసు ప్రపంచంలో అత్యుత్తమ నగరమని ఆయన చెప్పారు. అలాగే భారత దేశంలో ఏ పట్టణమైనా తన దేనని చెప్పడానికి కూడా తాను గర్విస్తున్నానని, రాష్ట్రపతి చెప్పారు. తనకు జాతీయ సమైక్యతలో విశ్వాసం కలదని, రాష్ట్రపతి చెప్పారు.

ప్రతి పౌరుడు సుఖమయ జీవితాన్ని సమకూర్చడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు సహకరించాలని శ్రీ గిరి విజ్ఞప్తి చేశారు.

పాఠశాల విద్యార్థులకు కొత్త పాఠ్య ప్రణాళిక

జాతీయ విద్యా, పరిశోధనా మండలిచే సిద్ధం

న్యూఢిల్లీ, జనవరి 6— అయిదవ ప్రణాళికా కాలంలో పాఠశాలల స్థాయిలో విద్యాబోధనకు ప్రతిపాదించిన ఒకేరకమైన వ్యవస్థకు కొత్త పాఠ్య ప్రణాళికను ప్రవేశపెట్టడానికి రాష్ట్రాల సహాయంతో విస్తృత కృషి జరపడానికి జాతీయ విద్యా, పరిశోధన శిక్షణా మండలి యోచిస్తున్నది

పాఠశాలలలో మొదటి పది సంవత్సరాలకుగాను మండలి సిద్ధంచేసిన ముసాయిదా పాఠ్య ప్రణాళికలో పని అనుభవం హేతుబద్ధీకరణ, ఆరోగ్యం, వ్యాయామం మొదలైనవాటికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. వివిధ కార్యక్రమాలద్వారా విద్యార్థులలో జాతీయ సమైక్యత, విలువల పెంపుదల మొదలైనవాటిని కల్పించడానికి కూడా ప్రతిపాదించారు.

నౌక మునిగి 37 మంది మరణం

మనిలా, జనవరి 6— సెబూ పట్టణం సమీపంలో ఒక నౌక మునిగిపోగా, కనీసం 37 మంది మునిగిపోయినట్టు తెలుస్తున్నది. మరి 63 మంది జాడ తెలియడం లేదు.

నిర్యాణము

ప్రమాదీచనామ సం॥ పుష్య శుద్ధ సప్తమి సోమవారం ది. 31-12-73 పగలు రాత్రి గం. 9-00 లకు మేకా మధుసూధనరావు గారు స్వర్గస్థులైనారు. ది. 10-1-74 తేదీన లేమల్లెలో మా స్వగృహమునందు పెద్ద కర్మ జరుపబడును.

ఇట్లు,
మేకా అనసూయమ్మ (భార్య)
కోనేరు గోపాలస్వామి (అల్లుడు)
కోనేరు రమేష్ (మనుమడు)
కోనేరు సుజాత (మనుమరాలు)

లేమల్లె.
2-1-74.

1974 జనవరి 7 సోమవారం
శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర
పుష్య శుద్ధ చతుర్దశి
చంద్రుడు: రా॥ 9-11
మృగశిర: మ॥ 1-22
వర్జ్యం: రా॥ 9-12నుంచి 10.42 వరకు

1974 జనవరి 8 మంగళవారం
శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర
పుష్య శుద్ధ పూర్ణిమ
పౌర్ణమి: రా॥ 6-50
ఆర్ద్ర: మ॥ 11-45
వర్జ్యం: రా॥ 10-54 నుంచి 12-23 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

అవార్డువల్ల సాగర్ రెండవ దశకు స్వస్తి?

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6 — కృష్ణానదీ జలాలపంపిణీపై ఇటీవల ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డు ఏ విధంగా చూసినా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, ఆర్థిక వ్యవస్థకు తీవ్ర విఘాతమని ప్రముఖ న్యాయవాది, కిరిశేషులు బంగారూరి ప్రజాసంఘాలు కార్యదర్శి అయిన శ్రీ ఇ భవానీప్రసాద్ నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

నాగార్జునసాగర్ రెండవ దశకు స్వస్తి చెప్పినట్లే ఈ అవార్డు ఫలితమని. అందువల్ల వేలాది ఎకరాలకు, ముఖ్యంగా కందుకూరు, పొదిలి, ఉదయగిరి తాలూకాలకు ఇరిగేషన్ సౌకర్యాలు లేకుండాపోగలవని ఆయన విమర్శించారు.

ఫోస్టా కమిటీ అంగీకరించిన 86 శాతానికి మారుగా 75 శాతం ఆధారపడదగిన జలాల ప్రాతిపదికపై నీరు అంతనాపేసే ఎత్తిన భారత ప్రభుత్వానికి వివరాలను సందర్భగా గుర్తుచేయడానికి ఉపయోగపడగలదని శ్రీ భవానీ ప్రసాద్ అన్నారు.

మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో వుద్దేశించిన ప్రాజెక్టులు పూర్తి అయినప్పుడు మన రాష్ట్రం నీటికొరతకోసం అల్లాడవలసి వుంటుందని ఆయన అన్నారు.

మూడవ ఎజెండాలో చేరివున్న నిధుల అంశం. ప్రస్తుతం అమలులో వున్న నిధుల కాలమును 1974-కి తీసుకుంటే, ఆంధ్రప్రదేశ్‌లో నీటి అవసరాలు 898.11 యూనిట్లు వుండగలవని. ఇందులో నాగార్జునసాగర్ రెండవ దశ చేరివుండలేదని ఆయన పేర్కొన్నారు.

మహారాష్ట్ర, అవసరాలు 317 శతకోటి ఘనపుటడుగులు వుండిగా ఆ రాష్ట్రానికి 565 శతకోటి ఘనపుటడుగులు. కర్ణాటక అవసరాలు 317 శతకోటి ఘనపుటడుగులు వుండిగా. ఆ రాష్ట్రానికి 695 శతకోటి ఘనపుటడుగులు కేటాయించారని. మన రాష్ట్రానికి మాత్రం 800 శతకోటి ఘనపుటడుగులు మాత్రమే కేటాయించారని ఆయన అన్నారు.

శ్రీ భవానీప్రసాద్ 1961 ఒప్పందాన్ని స్ఫురణకు తెస్తూ. ఆ ఒప్పందం కింద మైసూరు, 457, మహారాష్ట్రకు 275. అప్పటి ఉమ్మడి మద్రాసుకు 1248 శతకోటి ఘనపుటడుగులు కేటాయించారని. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు నున్న చుట్టూరనిఅన్నారు

అవిరికి గుల్జారీ కమిషన్ విధానాల ప్రకారం కేంద్ర నీటి పారుదలశాఖ 1883 మార్చి 23 వ తేదీన మనకు 800 శతకోటి ఘనపుటడుగులు ఇవ్వడానికి అంగీకరించిందని ఆయన అన్నారు

దుర్భిక్ష ప్రాంతాలకు నీటి కేటాయింపులో ఆంధ్రప్రదేశ్ అవసరాలను విస్మరించి, కర్ణాటక, మహారాష్ట్రలకు ఎక్కువ నీటిని అనుమతించారని ఆయన విమర్శించారు

సెంట్రల్ బ్యాంక్ అగ్నిప్రమాదంపై ప్రాథమిక నివేదిక

కలకత్తా, జనవరి 5 — సెంట్రల్ బ్యాంకులో నిన్న జరిగిన అగ్ని ప్రమాదంపై ప్రాథమిక విచారణ నివేదిక ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. పూర్తి దర్యాప్తుకు మరికొన్ని రోజులు పట్టవచ్చు డిప్యూటీ పోలీసు కమిషనరు (స్పెషల్ బ్రాంచి) శ్రీ అచ్యుత్ ఘటక్ ఈ విషయాన్ని నేడు తెలియజేశారు. అయితే, నివేదికలోని వివరాలు ఆయన తెలియ చేయలేదు

శ్రీ ఘటక్ విచారణ జరిపిన ఇద్దరు పోలీసు అధికారులలో ఒకరు. సేఫ్‌టీ వాల్వు రక్షించడం తక్షణ కర్తవ్యమని ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు ఏదైనా పట్టిన్నదర్శ ఏమో తెలుసుకోడానికి కొదిలాం నమూనాలు సేకరించడం బీటలువారిన గోడలను ధ్వంసంచేయడం ముఖ్యమని ఆయన తెలియజేశారు.

రైల్వే ఉద్యోగుల హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 5 — తమకు బోనస్ చెల్లింపాలన్న కోర్కెను అంగీకరించక పోతే సమ్మెచేయవలసి వస్తుందని భారత రైల్వే ఉద్యోగుల జాతీయ సమాఖ్య నేడు హెచ్చరించింది.

రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లింపు సమస్యను బోనస్ కమిషన్ పంపం పరిశీలిస్తున్న సమయంలో తమ కోర్కెను తిరస్కరిస్తూ కలకత్తాలో రైల్వే మంత్రి ప్రకటించడం కన్నింపు దుర్యగా రైల్వే ఉద్యోగులజాతీయసమాఖ్య ప్రధానకార్యదర్శి శ్రీ కె హెచ్ పురకర్ణి ఒక ప్రకటనచేశారు.

పదిగంటల డ్యూటీ పద్ధతి అమలు సమస్య

రైల్వే లోకో సిబ్బంది నాయకుని వివరణ

రత్లాం, జనవరి 5 — పది గంటల డ్యూటీ పద్ధతిని దశల వారీగా అమలుపరచాలన్న రైల్వేమంత్రి సూచన ఆమోదయోగ్యం కాదని అఖిలభారత లోకో సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్ ఎస్ చౌధురి నేడిక్కడ అన్నారు.

మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో పనిచేసే లోకోసిబ్బంది ఇప్పటికే పదిగంటలకన్నా తక్కువ కాలం డ్యూటీ చేస్తున్నారని. 237 ప్యాసింజరు రైళ్ళలో లోకో సిబ్బంది పదిగంటలకుపైగా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. గూడ్స్ రైళ్ళలో కూడా ఇదే పరిస్థితి వుందని ఆయన చెప్పారు.

రైల్వేలోని అన్ని రైళ్ళలోను పది గంటల పని పద్ధతి ప్రవేశపెట్టాలని శ్రీ చౌధరి కోరారు.

ఈ నెల 20, 21 తేదీలలో భవిష్యత్ కార్యక్రమం గురించి చర్చించే సమిత్తం లోకో సిబ్బంది కార్యవర్గం సమావేశం జరుగుతుందని ఆయన అన్నారు.

చైనాతో స్నేహ సంబంధాల సమస్య

శ్రీ కె.పి ఎస్. మీనన్ వివరణ

హైదరాబాద్, జనవరి 5 — చైనాతో స్నేహసంబంధాలు ఏర్పాటు చేసుకోవడంలో ఇండియా కొన్ని అవకాశాలు జారవిడుచుకుందని మాజీ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ కె పి ఎస్. మీనన్ నేడిక్కడ చెప్పారు.

ప్రెస్ రిపోర్టర్స్ గిల్డు సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ మీనన్ ఈ విషయం చెప్పారు.

1950 సంవత్సరం ప్రారంభంలో చైనా ప్రధాని చౌఎన్-లై భారతదేశం సందర్శించి నప్పుడు జవహర్‌లాల్ నెహ్రూతో జరిపిన సంప్రదింపులలో. అక్సాయ్‌చిన్ ప్రాంతం తమకు చెందాలన్న కోర్కెను ఇండియా వదులుకుంటే, మెక్‌మహాన్ రేఖను గుర్తిస్తామని చౌఎన్-లై ప్రతిపాదించారని, ఈ అభిప్రాయం ఎల్లా నెహ్రూ మనుషులుగా వుండగా. అప్పటి హోమ్ మంత్రి పంతిట్ పంత్ అందుకు వ్యతిరేకించారని శ్రీ మీనన్ చెప్పారు.

దేశాభివృద్ధికి ఇండియా చేస్తున్న ప్రయత్నాల ప్రయోజనాల దృష్ట్యా ఇప్పుడు చైనాతో సత్యత అవసరమా అని అడిగిన ప్రశ్నకు అవసరమేనని ఆయన అన్నారు. అయితే, చైనాలో ఏమి జరుగుతున్నదో ఎవరికీ తెలియదని శ్రీ మీనన్ అన్నారు. ఇండియాతో సంబంధాలు మెరుగుపరచుకోడానికి చైనా తొందరపడుతున్నట్లు కనిపించడం లేదన్నారు.

పెట్రోల్ అన్వేషణకు దీర్ఘకాలిక కార్యక్రమం

ఢిల్లీ, మాస్కోలు సంయుక్తంగా చేపట్టనున్నట్లు సోవియెట్ మంత్రి శ్రీ షషీన్ ప్రకటన

హైదరాబాద్, జనవరి 5 — ఇండియాలో పెట్రోల్ అన్వేషణకు సోవియెట్ యూనియన్, ఇండియాలు సంయుక్తంగా దీర్ఘకాలిక కార్యక్రమాన్ని చేపట్టగలవని సోవియెట్ పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ వి డి షషీన్ చెప్పారు.

పెట్రోల్ విషయంలో ఇండియా స్వయంసమృద్ధి సాధించేటట్లు చేయడంపట్ల తమ దేశానికి ఆసక్తి కలదని ఆయన అన్నారు. ఇందుకు సంప్రదాన్ని అభిగమించడంలో ఇండియాకు తమ దేశం పూర్తి సహాయం అందచేయగలదని శ్రీ షషీన్ పత్రికలవారితో చెప్పారు

ఇండియా తక్షిణ అవసరాల గురించి, రెండు దేశాలమధ్య సహకారాన్ని గురించి భారత పెట్రోల్ సహజ వాయువుల సంస్థలో తాను చర్చించినట్టు సోవియెట్ మంత్రి చెప్పారు.

వ్యవసాయకూలీలపై భూస్వాముల కాల్పులు

సూరత్ జిల్లా గ్రామంలో ఒకరి మరణం

అహ్మదాబాద్, జనవరి 5 — మాలిక్ పూర్ భూస్వాములు తుపాకులతో వ్యవసాయ కూలీలపై దాడిచేసినట్టు గుజరాత్ రాష్ట్ర సాంఘిక, వంశీయ శాఖ మంత్రి శ్రీ ఆనర్‌సింగ్ చౌదురి నేడు సూరత్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

సూరత్‌కు సుమారు 10 కిలోమీటర్ల దూరంలోవున్న ఎల్సానా తాలూకాలోని మాలిక్ పూర్ గ్రామం వద్ద వ్యవసాయ కార్మికులు ఒక భూస్వామిని గత రాత్రి తుపాకులతో పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పి.ఎం. ఎంత్ నేటి సాయంత్రం ఇక్కడ విలేకరులతోమాట్లాడుతూ చెప్పారు.

ఆ గ్రామంలో భూస్వాములకు చెందిన గడ్డివాములను కూలీలు తగులబెట్టారని. ఆత్మరక్షణ కోసం భూస్వాములు కాల్పులు జరపగా. కొంతమందికూలీలు గాయపడ్డారని ఇన్‌స్పెక్టర్ జనరల్ చెప్పారు.

ఇంగ్లండ్‌లో సైన్యం అప్రమత్తత

లండన్ విమానాశ్రయంచుట్టూ సాయుధ సైనికుల కాపలా

లండన్, జనవరి 5 — లండన్ హీత్రో విమానాశ్రయం చుట్టూ నేడు సాయుధకాపలా ఏర్పాటుచేయడం జరిగింది. ఇండియా, పాకిస్థాన్ మధ్య ఆకస్మికంగా ఏర్పడిన ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంగ్లాండ్‌లో ఇంత పెద్ద ఎత్తున సైన్యాన్ని అప్రమత్తతలో వుంచడం ఆశ్చర్యకరమైన విషయం

అమెరికానుంచి ఇక్కడకు వచ్చిన ముగురు ఆనుమానితులైన దౌర్జన్యవాదుల సంబంధాలపై తీవ్ర దర్యాప్తు జరిగిన అనంతరం ఈ అప్రమత్తత వుంచారు.

పంచాయతీరాజ్ పట్ల నిబద్ధుడైన మంత్రికై అన్వేషణ

హైదరాబాద్, జనవరి 6 — పంచాయతీరాజ్ శాఖను నిర్వహించడానికి సమర్థుడైన మంత్రికోసం తాను గాలిస్తున్నానని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నిన్న ఇక్కడ చెప్పారు.

అనధికారి అయినా, అధికారి అయినా పంచాయతీ రాజ్ వ్యవస్థపట్ల పూర్తి విశ్వాసం కలిగి నిమగ్నతతో పనిచేయగల వ్యక్తి అవసరమని. అట్టి నిబద్ధుడైన మంత్రి కోసం తాను అన్వేషిస్తున్నానని ఆయన చెప్పారు.

ఉభయ కాంగ్రెసుల ఎన్నికల పొత్తు

తమిళనాడు సంస్థా కాంగ్రెసు కార్యవర్గం హర్షం

మద్రాసు, జనవరి 6 — కోయంబత్తూరు, పాండిచేరి ఎన్నికలలో పోటీచేసేందుకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ కామరాజ్‌ల రూపొందించిన ఎన్నికల పొత్తుపట్ల తమిళనాడు సంస్థా కాంగ్రెసు కార్యవర్గం నేడు హృదయపూర్వకమైన హర్షాన్ని ప్రకటించింది.

ఈ ఎన్నికల పొత్తు విజయానికి కాంగ్రెసు వాదులందరూ కృషి చేయాలని కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

ఈ ఎన్నికల పొత్తు మెరుగవుతున్న ఉద్దేశ్యాన్ని గురించి శ్రీ కామరాజ్ తన పార్టీ కార్యకర్తలకు వివరించారు.

జలంధర్‌లో వార్తా పత్రికలకు ప్రతి ఆదివారం సెలవు

జలంధర్, జనవరి 6 — జలంధర్ నుంచి ప్రచురితమయ్యే 13 దేశీయ భాషా పత్రికలు, జనవరి 13 నుంచి ప్రతి ఆదివారం సెలవు దినంగా పరిగణించాలని నిర్ణయించినవి

న్యూస్‌ప్రింట్ కొరత కారణంగా ఈ నిర్ణయం గైకొన్నట్టు వార్తాపత్రికల యజమానుల సంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు.

సూరత్‌లో బాష్పవాయుప్రయోగం

సూరత్, జనవరి 5 — ఇక్కడి మహిదర్‌పూరా పోలీసు స్టేషన్ ప్రాంతంలో రాళ్ళు రువ్వుతున్న జనసమూహాలను చెదరగొట్టడానికి పోలీసులు నిన్న బాష్పవాయు తూటాలను ప్రయోగించారు. ఎనిమిదిమందిని అరెస్టు చేశారు

ఉద్రిక్తులైన ప్రజలు కనీసం 12దుకాణాలను అల్లరిగొట్టారు. పోలీసు వ్యాన్లపై రాళ్ళు రువ్వారు.

"సంక్షోభాన్ని ఆహ్వానించడమే"

బదవ ప్రణాళికపై జనసంఘ కార్యవర్గం విమర్శ

వారణాసి, జనవరి 5 — బదవ ప్రణాళిక ముసాయిదాను 'సంక్షోభాన్ని ఆహ్వానించడం'గా వర్ణించి జనసంఘ జాతీయ కార్యవర్గం తన తీర్మానంలో అభివర్ణించింది.

ముసాయిదాను బట్టి చూస్తే పేదరికం నిర్మూలన, స్వయం సమృద్ధి సాధించాలని ప్రజలకిచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ వెనుకకు మరలుతున్నట్లు తేలుతున్నదని కార్యవర్గం ఆరోపించింది

కార్యవర్గం నాలుగు పేజీల తీర్మానాన్ని నేటి సాయంత్రం పత్రికలకు విడుదలచేస్తూ దత్తోపంత్ ఠేంగడి మహావీర్. ముఖ్యంగా ముడిపెట్రోల్ ధరల పెరుగుదల దృష్ట్యా. బదవ ప్రణాళిక ముసాయిదా మృతప్రాయమని పేర్కొన్నారు. ప్రణాళికలో ఉపాధి అవకాశాలు, ఉత్పత్తి, ఆదాయం పెంపు గురించి హామీలు లేవని అన్నారు.

చేతి పని నిపుణులకు జాతీయ బహుమతులు

న్యూఢిల్లీ, జనవరి 5 — చేతిపనులలో నిపుణులైన పది మందికి ఈ ఏడాది జాతీయ అవార్డులు లభించాయి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ సీ. సుబ్రహ్మణ్యం ఈ బహుమతులు లభించిన పది మందిలో ఒకరు

అవార్డులను ఈ నెలలో రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి ఈ నెలలో ప్రదానం చేస్తారు. ఈ అవార్డు క్రింద జ్ఞాపకపత్రం, అంగవస్త్రం, 2 500 రూపాయల నగదు లభిస్తాయి.

'ఆర్థిక వ్యత్యాసాలే ప్రస్తుత అశాంతికి ప్రధాన కారణం'

గుంటూరులో జస్టిస్ అల్లాడి ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జనవరి 5 — దేశంలో అశాంతి, అలజడులకు ఆర్థిక వ్యత్యాసాలే ముఖ్యకారణాలని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ అల్లాడి కృష్ణస్వామి నేడిక్కడ అన్నారు. వాణిజ్యం, ఇతర వృత్తులలో నీతి, నిజాయితీలు వుండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వ్యక్తుల బొంది లాభాలవల్ల సామాన్య మానవుని ప్రయోజనాలకు దెబ్బ తగలగలదని కూడా ఆయన ఉద్ఘాటించారు.

గుంటూరు రోటరీ ఇంటర్నేషనల్ సదస్సులో ఆయన ప్రసంగించారు.

పేదలు తమ కాళ్ళపై తాము నిలబడేందుకు ధనికులు సహాయపడాలని శ్రీ స్వామి నలహా ఇచ్చారు. కట్టే, అక్రమ విధ్వంసం. అవినీతి తర్కలను దేశమంతటా తొలగించేందుకు కృషి చేయాలన్నారు. యువకులు విధ్వంస కార్యకలాపాలలో పాల్గొనరాదని ఆయన ఉద్బోధించారు.

సదస్సుకు శ్రీ వి. ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ మద్ది సుదర్శనం తొలుత స్వాగతం పలికారు. శ్రీ జి. వి. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు. సదస్సుకు 700 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

అహమ్మదాబాద్‌వద్ద బాష్పవాయు ప్రయోగం

అహమ్మదాబాద్, జనవరి 5 — అహమ్మదాబాద్ జిల్లా గోమతిపూర్‌లో కాంగ్రెసుపార్టీ ఆత్మర్యాన జరిగిన ధరల పెరుగుదల ప్రతిపాదన మహాసభ వెలువల ప్రదర్శనలు, సమావేశం భవనంలో తీవ్ర దాగ్వివాదాలతో నుగిసినది.

దాదాపు 300 మంది ప్రదర్శకులు సమావేశం జరుగుతున్న భవనం వెలువల ప్రదర్శనలు జరపగా వారిని చెదరగొట్టడానికి బాష్పవాయువు ప్రయోగించినట్టు చెప్పారు.

గురజాడ కళామందిర్‌కు పోటీలో బహుమతులు

రాజమండ్రి, జనవరి 6 — స్థానిక "కళాసిధి" సాంస్కృతిక సంస్థ నిర్వహించిన నాటిక పోటీలలో విజయవాడ గురజాడ కళామందిర్ ప్రదర్శించిన "సీరుపొయ్" నాటికకు ఉత్తమ ప్రదర్శన బహుమతి లభించింది.

"సీరుపొయ్" నాటికలో కిరణ్‌పాత్రధారి శ్రీ ఎమ్. ఎస్. రావుకు ఉత్తమ నటుడు, రవయిత పాత్రధారి శ్రీ మధుకు కన్సోలేషన్ బహుమతులు లభించాయి. ఉత్తమ రచనగా "సీరుపొయ్" ఎన్నిక అయింది. రచయిత శ్రీ ఎమ్. ఎస్. రావుకు బహుమతి లభించింది.

బొగ్గునుంచి పెట్రోలు ఉత్పత్తి చేసే పరిశ్రమ

బీహార్‌లో ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 5 — బొగ్గును పెట్రోలుగా మార్చడానికి మొదటి ఫ్యాక్టరీని బీహార్‌లోని జియల్‌గోరాపద్ద వున్న కేంద్ర ఇంధనం పరిశోధనాభివృద్ధి ఏర్పాటు చేస్తున్నారు.

రోజుకు అరటన్ను బొగ్గును ద్రవరూపమైన ఇంధనంగా మారుస్తుంది. గాసోలిన్, డీజిల్ ఆయిల్ పరిశోధనకు ఎనికివచ్చే కెమికల్ పీడ్ ప్లాంట్‌గా ఆ ఫ్యాక్టరీ బొగ్గును మార్చుతుంది

అస్సామ్ బొగ్గును ఉపయోగించి ఆ సంస్థ జేసిన ప్రయోగం ప్రోత్సాహకరంగా వున్నందున ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నారు.

ఈ ఫ్యాక్టరీ నుంచి వచ్చే పెట్రోలు సహారకుటియా పెట్రోలియం మాదిరిగా వుంటుందని ఆ సంస్థ కొత్త వేత్తలు తెలియజేశారు.

లైబ్రరీ ఉద్యోగులకు ప్రతి నెల సక్రమంగా వేతనాల చెల్లింపు

మంత్రి శ్రీ దేవానందరావుకు విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 5 — రాష్ట్ర గ్రంథాలయాల శాఖ మంత్రి డాక్టరు దేవానందరావు నేడిక్కడకు వచ్చిన సందర్భంగా కృష్ణాజిల్లా గ్రంథాలయోద్యోగులు విజ్ఞప్తి పత్రం సమర్పిస్తూ తమ సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరారు.

రాష్ట్రంలో గల 600 గ్రంథాలయాలలోను 1600 మంది పనిచేస్తున్నారని తమను స్థానిక సంస్థల ఉద్యోగులుగానైనా. ప్రభుత్వోద్యోగులుగానైనా ఎరిగణించక పోవడం వల్ల వారికి ఇచ్చే పెన్షన్, గ్రాట్యుటీ, ప్రావిడెంట్ ఫండ్ వంటి సౌకర్యాలు తమకు లభించడం లేదని వారు తెలిపారు

పెక్కు జిల్లాలలో గ్రంథాలయోద్యోగులకు వేతనాలు ప్రతినెల సక్రమంగా ఇవ్వడంలేదని ఆరు లేక ఎనిమిది నెలలకు ఒకసారి ఇస్తున్నారని, ఫలితంగా ఉద్యోగులు, వారి కుటుంబాలు పస్తులుండవలసి వస్తున్నదని వారు తెలియజేశారు.

కనుక ప్రతినెల వేతనాల సక్రమంగా చెల్లించే ఏర్పాట్లు చేయవలసిందిగా వారు మంత్రిని అభ్యర్థించారు. గ్రంథాలయోద్యోగుల సర్వీసులను ప్రొవిన్షియలైజ్ చేయాలని. తద్వారా పెన్షన్, గ్రాట్యుటీ వంటి సౌకర్యాలు కలుగజేయాలని వారు మంత్రిని కోరారు.

"పయొనీర్-10" పరిశోధనలో లభించిన గురుగ్రహం విశేషాలు

మానవుడు ఇప్పుడు మొదటిసారిగా తన దృష్టిని బొరమండలపు అవతలి అంచువరకు నాటింపగలిగాడు. అమెరికా ప్రయోగించిన పయొనీర్-10 వ్యోమకటం ఇప్పుడు గురుగ్రహాన్ని దాటి వెళ్ళింది అలా చెప్పటం అంటే గ్రహాన్ని దగ్గరి నుంచి ఫొటోలుతీసి టాలీరాడికి ఎంపంపింది

ఇలా ధారాళంగా సౌరమండలాన్ని అంగారక గ్రహపు ప్రదక్షిణ పరిధిని దాటి వెళ్ళిన మొదటి మానవ నిర్మిత సాధనం ఈ పయొనీర్-10 అనంత విశ్వంలో మరొక గ్రహమండలం చేరిలోనైనా ఏవేశవంతులు వుండి, వారు ఈ గ్రహాన్ని ఒకవేళ చూడగలిగితే అలాంటివారి కోసమని పయొనీర్-10 లో ఒక సందేశం పెట్టి పంపించారు.

నమ్మశక్యంకాని, వర్ణనాతీతమైన పయొనీర్-10 నభోమండల యాత్ర ఇప్పటికే విజ్ఞానశాస్త్ర వర్గాల(అమెరికా)లో గొప్ప సంచలనం కలిగించింది ప్లాట్యా సిద్ధాంతాన్ని, హెవ్యుక్తి పదార్థ విజ్ఞానశాస్త్ర సిద్ధాంతాన్ని నక్షత్ర, గ్రహపరిణామ సిద్ధాంతాలను సైతం మార్చివేసే సమాచారం ఈ అమెరికన్ వ్యోమకటం విశ్వసంచారం వల్ల లభించవచ్చు నంటున్నారు

డిసెంబరు మూడవ తేదీన పయొనీర్-10 ఒక పెద్ద గండం గడచి బయటపడింది 570 మైళ్లు బయటగల ఈ వ్యోమకటం గురుగ్రహ సమీపాన అక్కడి రేడియేషన్ వలయంగుండా దూసుకు వెళ్ళింది. విజ్ఞానికి ఈ రేడియోధార్మిక శక్తి కాదనానికి పయొనీర్-10 తట్టుకుంటుందో లేదో అన్నటివరకు శాస్త్రజ్ఞులకు నమ్మకం లేదు మరి ఇప్పుడేమో ఈ శకటం పదిలంగా ఆ గండం గడిచి బయటపడింది ఇది శాస్త్రజ్ఞులకు ఎనలేని ఆనందోత్సాహాలు కలిగించింది.

భూగోళంచుట్టూ అవరించి వున్న వాన్ ఎలెన్ రేడియేషన్ వలయంకంటె గురుగ్రహాన్ని అవరించివున్న రేడియేషన్ వలయం కోటి రెట్లు బలమైనదని పయొనీర్-10 తేల్చింది. ఈ వలయంలోనుంచి పోతున్నప్పుడు అరున్నర కోట్ల వోల్టుల శక్తిగల ఎలెక్ట్రాన్లు, ప్రోటాన్లు పయొనీర్-10 ఢీకొన్నాయి. అయినా ఈ వ్యోమశకటం అంతటి రేడియో ధార్మిక శక్తిగుండా చెక్కుచెదరకుండా దూసుకు వెళ్ళగలిగింది.

ఒక తదరవు సెంటిమిటర్‌కు ఒక్కొక్క సెకండ్‌లో 40 లక్షల లెక్కను ప్రోటాన్లు పయొనీర్‌ని ఢీకొన్నప్పటికి అది చెక్కుచెదరకపోవటానికి కారణం ఈ వ్యోమశకటం వాటిగురిని తప్పించుకొనేటట్టు దాని దారిని నిర్ణయించటమే కారణమని నాసా (అమెరికా జాతీయ వ్యోమ సంస్థ) ప్రతినిధి డాక్టరు ఇంచియాక్ రమాల్ చెబుతున్నారు. గురుగ్రహ మధ్యరేఖ వెంట ఈ వలయం దట్టంగా వున్నటు పయొనీర్-10 రెండు గంటలపాటు ఈ కారణ్యంలోగుండా పయనించింది.

గురుగ్రహం భూగోళంకంటే 1300 రెట్లు పెద్దదని. సౌర మండలంలోని అన్ని గ్రహాలను కలిపి ఒక ముద్దగా చేస్తే ఎంత ఉంటుందో దానిలో మూడింట 71 పంతులు ఒక్క గురుగ్రహం పుంటుందని ఇంత వరకు శాస్త్రజ్ఞులకు తెలుసు. కాని. దీనికి గురుగ్రహం అంతకంటె గురుతరమైనదని ఇప్పుడు పయొనీర్-10 చూపుతున్నది.

గురుగ్రహపు వాతావరణంలో వున్న ఉదజని టాలీక శాస్త్రజ్ఞులు ఇదివరకే నేల మీదనుంచి కొంత వేయగలిగారు. కాని. అక్కడ హీలియం ఎంతవుందో చెప్పలేక పోయారు. అక్కడ హీలియం వున్నదని పయొనీర్-10 స్పష్టపరిచింది. గురుగ్రహపు ఉపగ్రహాలను పరిశీలించగా. అక్కడి వాతావరణం సుమారు డిగ్రీకి 215 నుంచి 230 డిగ్రీల లోపలవరకు పోతుందని తేలింది. గురుగ్రహంచుట్టూ తిరుగుతూవుండేరంగుల వలయాల ఉష్ణోగ్రత కూడా కొంత తేడాగా వున్నట్టు కాలిఫోర్నియా టెక్నాలజీ శాస్త్రవేత్త డాక్టర్ గైడోపంచ్ చెప్పారు. గురుగ్రహం ధ్రువాలవద్దకంటె గ్రహ మధ్యరేఖ వద్ద ఎక్కువ ఉష్ణాన్ని వదులుతుంటుందని కూడా ఈయన కనుగొన్నారు. గొప్ప ఆశ్చర్యకరమయిన ఒక విషయం ఏమిటంటే గురుగ్రహం సూర్యునికి అభిముఖంగా వున్నవైపుకంటే అవతలివైపు ఎక్కువ వేడిగాలేదు. అంటే అక్కడ ప్రతి పది గంటల కొకసారి సూర్యాస్తమయమైనప్పుడు గురులోక మేఘాలు అక్కడి వేడిమిని అంతగా బట్టార్చవని అర్థం చెప్పుకోవాలి.

ఇప్పటివరకు అనుకుంటున్నట్టుగానే గురుగ్రహం తాను సూర్యునిమంచి గ్రహించిన దానికి రెండున్నర రెట్లు ఎక్కువ వేడిమి ఐదుటికి పదులుతూవుంటుంది.గురుగ్రహం గ్రహం వంటిదనే కంటె నక్షత్రం వంటిది అని అనే సిద్ధాంతాన్ని ఇది బలపరుస్తున్నది.

గురుగ్రహం ఒక చిన్న సౌరమండలం వంటిదని తేలింది. దీనిచుట్టూ 12 ఉపగ్రహాలు తిరుగుతున్నాయి. సూర్యుని చుట్టూ నవగ్రహాలు తిరిగినట్టే ఇవి గురుని చుట్టూ తిరుగుతున్నాయని ఇప్పుడు తెలియవచ్చింది సూర్యునికి దగ్గరగా వున్న గ్రహాలు దట్టంగానూ, దుళ్ళంగా వున్నవి వలుదగానూ వున్నట్టే గురు ఉపగ్రహాలు కూడావున్నాయి.

ఈ దశాబ్దిలో మరొక అమెరికన్ వ్యోమ శకటానికి దారిచేయడం పయొనీర్-10 ముఖ్య కర్తవ్యం. ఆ శకటం గురుగ్రహం వైపుగా వెళ్ళాలి. దాని చుట్టూ తిరగాలి. వీలైతే గురు వాతావరణంలో అది ప్రవేశించాలి. దానికి ఇప్పటి పయొనీర్-10 యాత్ర మార్గాన్ని సుగమం చేయాలి. పయొనీర్-10 సంపాదించతగిన జ్ఞానాలను ఆ తదుపరి శకటాలు రాబట్టగలగాలి. అమీనో ఆమ్ల జీవోత్పత్తికి మూల పదార్థాలైన అమినోయాసిడ్లు, ప్రోటాన్లు గురుగ్రహ వాతావరణంలో సృష్టి అవుతుంటాయా? ఇది అలాంటి వాటిలో ముఖ్య ప్రశ్న.

అమెరికన్ పయొనీర్-11. 1974 డిసెంబర్‌లో గురుగ్రహాన్ని చేరుకొంటుంది. ఇది పయొనీర్-10కంటె ఎక్కువ సమాచారాన్ని రాబట్టవచ్చు.

పెట్రోలు విషయంలో అరబ్ దేశాల వైఖరి

మార్చడానికి ఇండియా, ఇతర దేశాలతో చర్చలు జరపాలని జనసంఘం విజ్ఞప్తి

వారణాసి, జనవరి 6 — పెట్రోలు విషయంలో అరబ్ దేశాలు అనుసరిస్తున్న విధానము తిరిగి మునుపటివలె వుండేలా చూసేందుకు ఇతర దేశాలతో చర్చలు జరిపే విషయంలో చొరవ గైకొనవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ భారతీయ జనసంఘం వర్కింగ్ కమిటీ ఒక తీర్మానం ఆమోదించింది.

జనసంఘం నాయకుడు, శ్రీ భాయ్ మహావీర్ నిన్న సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ అరబ్ దేశాలు రాజకీయంగా చేస్తున్న "బ్లాక్ మెయిల్"ని వర్కింగ్ కమిటీ ఖండించిందని చెప్పారు.

జాతీయ ఇంధన విధానం లేకపోవడం అన్నది ప్రస్తుతం దేశాన్ని క్రూడ్ విషయంలో అయోమయస్థితిలో పడిలివేసిందని వర్కింగ్ కమిటీ పేర్కొన్నట్టు ఆయన తెలియజేశారు.

పెట్రోలుపై ఎక్సయిజ్ డ్యూటీని పెంచడానికి ప్రభుత్వం ఈ అవకాశాన్ని వినియోగించుకున్నదని వర్కింగ్ కమిటీ విమర్శించింది.

వికేంద్రీకరణ చేసిన ఉత్పత్తి విధానాలతో, నసిన వ్యవసాయ పద్ధతులతో, విస్తృతమైన చిన్ననీటి వనరులతో, సమగ్ర దళ విధానంతో కూడిన పూర్తి స్వదేశీయమైన ప్రణాళిక వుండాలని ఆ తీర్మానంలో కోరారు.

ఆర్థిక కార్యక్రమంతో కూడిన సమగ్ర రక్షణ ప్రణాళిక వుండాలని కూడా ఆ తీర్మానం పేర్కొన్నది.

శ్రీ గిరి మద్రాస్ రాక

మద్రాస్, జనవరి 6 — రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేటి ఉదయం మధురై నుంచి మద్రాస్ విచ్చేశారు. ఆయన ఇక్కడ మూడు రోజులు వుంటారు.

క్షీణిస్తున్న ఆహార పరిస్థితిపై నివేదిక

గుజరాత్ కాంగ్రెస్‌లోని ఒక వర్గం నిర్ణయం

అహ్మదాబాదు, జనవరి 6 — ధరల పెరుగుదలకు వ్యతిరేకం

స్వయం ఉపాధి కల్పన పథకంకిందనిరుద్యోగులకు మైనింగ్ లైసెన్సులు

కల్తీ నేరానికి పదేళ్ళ జైలుశిక్ష

హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. చెన్నకేశవరెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, జనవరి 6— ఆహార ధాన్యాల కల్తీ, అక్రమ విల్వ, లాభాపేక్షలను నిరోధించడానికి విశ్వాసపర వస్తువుల చట్టం పరిధిలోనికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. చెన్నకేశవరెడ్డి సూచించారు.

నిన్న ఇక్కడ "సంప్రదాయేతర నేరాలు" అన్న అంశంపై రోటరీ క్లబ్‌లో న్యాయమూర్తి ప్రసంగిస్తూ, ఇటువంటి నేరాల నిరోధానికి కఠిన శిక్షలు విధించాలని ఆయన అన్నారు.

అయితే, ఇందుకు విశ్వాసపర వస్తువుల చట్టంలో అవకాశం లేదని, ఇలాంటి నేరాలకు కనీసం ఏడు సంవత్సరాలు జైలుశిక్ష విధించాలని ఆయన అభిప్రాయపడ్డారు.

క్లబ్ అధ్యక్షులు శ్రీ కె. రామకృష్ణారావు న్యాయమూర్తికి స్వాగతం పలికారు.

బార్ అసోసియేషన్

కర్నూలు న్యాయవాదుల సమావేశంలో న్యాయమూర్తి ప్రసంగిస్తూ, న్యాయవాదులయందు సామాన్యప్రజానికి వాస్తవానికి అనుమానం పెరుగుతున్నదని, సామాన్యుని విశ్వాసం పొందే విధంగా న్యాయవాదులు తమను తాము మలచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

న్యాయవాద వృత్తిలో వున్న వారిపై వచ్చిన అభియోగాలపై హైకోర్టు చర్య తీసుకోవడానికి వీలుగా బార్ కౌన్సిల్ చట్టాన్ని సవరించాలని శ్రీ చెన్నకేశవరెడ్డి కోరారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పి. వెంకటరెడ్డి స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ కె. మధ్యాహ్నయ్య వందన సమర్పణ చేశారు.

విద్యానగర్‌లో స్టేట్ బ్యాంకి బ్రాంచి

శ్రీ దేవానందరావుచే ప్రారంభం

నెల్లూరు జనవరి 6— ఇక్కడకు 64 కిలోమీటర్ల దూరంతోగల విద్యానగర్‌లో స్టేట్ బ్యాంకి బ్రాంచిని రాష్ట్ర టూరిజం మంత్రి శ్రీ పి.హెచ్. శ్రీ దేవానందరావు ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు.

పథకం శ్రీ ఆర్ ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు

శ్రీ ఎన్ బాలకృష్ణారెడ్డి శ్రీ ఎస్. తుంగదేశికరెడ్డి ప్రసంగించారు.

బ్యాంకు ఏజెంటు శ్రీ కె. రమణారావు తొలుగా స్వాగతం చెప్పారు.

నాదెండ్ల సమితి బడ్జెట్టు వివరాలు

నాదెండ్ల, జనవరి 6—వందాయతీ సమితి 1974—75 ఆర్థిక సంవత్సరంలో రు. 12.67 లక్షల ఖర్చుతో ప్రాథమిక విద్య కార్యక్రమాలను నిర్వహించడానికి అమోదించారు.

నాదెండ్ల సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల ప్రెసిడెంట్ శ్రీ నాజాని రామయ్య అధ్యక్షతన జరిగినది

1974.75 బడ్జెట్టు అంచనా రు. 32.41 లక్షలకు. 1973 - 74 సవరించిన బడ్జెటు అంచనా రు 33 17 లక్షలకు పెరుగుతుందని అమోదించారు.

1974-75 లో సమితాభివృద్ధి కార్యక్రమాల కింద రు. 2.07 లక్షలు. సాంఘిక సంక్షేమ కార్యక్రమాల కింద రు 79 వేలు. వైద్యం, ప్రజారోగ్యానికి రు. 76 వేలు. రహదారుల పద్దు కింద రు. 41 వేలను కేటాయించారు.

1973-74 సవరించిన అంచనాల ననుసరించి సమాజ వికాస కార్యక్రమాలకు రు. 2.07 లక్షలు. సాంఘిక సంక్షేమం కార్యక్రమాలకు రు. 1.42 లక్షలు. వైద్యం, ప్రజారోగ్యానికి రు. 82 వేలు. పశు పోషణకు రు. 25 వేలను కేటాయించారు.

బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ ఎం. శ్రీనివాసరావు బడ్జెట్టులను ప్రతిపాదించారు.

గెజిటెడ్ ఉద్యోగులకు వేతనాలు : ఎం. ఎల్. సి. విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 6— ఈ సంవత్సరారంభంలో ఆంధ్ర ఎస్. డి. ఓ.లసమ్మె కాలంలో ఆఫీసులకు హాజరుకాలేని గజిటెడ్ ఉద్యోగులకు పూర్తివేతనాలు ఇవ్వవలసిందిగా ఉత్తర్వులు జారీ చేయాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు జనసంఘ్ నాయకుడు, శాసన మండలి సభ్యుడు శ్రీ డి. సూర్యప్రకాశ్‌రెడ్డి ఇటీవల విజ్ఞప్తి చేశారు.

సమ్మెలో పాల్గొన్న సెంచరీ, థర్డ్ గ్రేడ్ ఉద్యోగులకు కూడా వేతనాలు చెల్లించాలని ఆయన సూచించారు.

"సాగర్" కుడికాలవ నీరు విడుదలకు ఉత్తర్వులు

ముఖ్యమంత్రికి మాజీ ఎం. ఎల్. ఎ. విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 6— మాజీ శాసన సభ్యులు శ్రీ కొత్త వెంకటేశ్వర్లు శ్రీ జి. మల్లికార్జునరావు, శ్రీ ఎన్. కోటయ్య (మాదర్లపాడు సమితి అధ్యక్షుడు) తదితర ప్రముఖులు ఇటీవల హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి శ్రీ కొత్తపల్లి రామయ్య ద్వారా రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కలుసుకొని నాగార్జునసాగర్ కుడికాలువనీటిని కాలువ ఒకటవ బ్రాంచినుంచి 7వ బ్రాంచివరకు 11వ బ్రాంచినకు జనవరి నెలమంచి మార్చి 30వ తేదీవరకు సరఫరా చేయవలసిన అవసరాన్ని వివరించి. వీటిని విడుదల చేయడానికి అధికారులు సత్వర చర్యలు తీసుకునేటట్లు చూడాలని కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తనను కలుసుకున్న ప్రతినిధివర్గం కోరిన కోరికను మన్నించడానికి అంగీకరించినట్లు శ్రీయుతులు కొత్త వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలియజేశారు.

చెరకు టన్నుకు 130 రూపాయలు

ఉత్పత్తిదార్ల విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 6— 1973-74 సంవత్సరానికి చెరకు ధర నిర్ణయించేందుకు వచ్చే అసెంబ్లీ సమావేశకాలంలో త్రైపాక్షిక సమావేశం ఏర్పాటు విషయమై మొన్న తమను కలుసుకున్న ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తిదార్ల సంఘం ప్రతినిధివర్గానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు హామీ ఇచ్చారు.

సంఘం కార్యదర్శి నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో, టన్నుకు 130 రూపాయల ధర, ఇదికాక 60 శాతం వాటా ఇవ్వాలని ప్రతినిధి వర్గం ముఖ్యమంత్రిని కోరినట్లు తెలియజేశారు.

కొన్ని ప్రయివేట్ చక్కెర ఫ్యాక్టరీలు అదనపు ధర చెల్లించడంలేదని ప్రతినిధి వర్గం విన్నవించినదని. ఎదులు సమ్మిద్దిగా పరఫరా చేయాలని కూడా ప్రతినిధి వర్గం విజ్ఞప్తి చేసింది.

ఇలా వుండగా, ఆంధ్రప్రదేశ్ చక్కెర ఫ్యాక్టరీ కార్మికుల ప్రతినిధివర్గం ముఖ్యమంత్రి కలుసుకుని, కార్మికులు, మిల్లు యజమానులు, ప్రభుత్వ ప్రతినిధులతో త్రైపాక్షిక సమావేశం ఏర్పాటుచేయవలసిందిగా కోరుతూ వినతిపత్రం సమర్పించింది.

ఢిల్లీలో జరుగనున్న యువజనుల ర్యాలీ

శ్రీ హయగ్రీవాచారి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6— ఫిబ్రవరి మూడవ తేదీన ఢిల్లీలో జరుగనున్న "విద్యార్థులు-యువజనుల జాతీయ ర్యాలీ"లో మన రాష్ట్రంనుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారి నిన్న ఒక ప్రకటనలో 35 సంవత్సరాలలోపు యువతీ యువకులకు విజ్ఞప్తిచేశారు.

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన జరిగే ఈ ర్యాలీకి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ హాజరవుతారు.

క్రొత్త సంవత్సరం మొదటి రోజున తిరుమల దేవుని ఆదాయం

తిరుపతి, జనవరి 6— దేశంలోకెల్లా సంపన్న దేవాలయం అయిన తిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయం హుండీలో క్రొత్త సంవత్సరం మొదటి రోజున భక్తులు సమర్పించిన కానుకలు రెండు లక్షల రూపాయలు దాటాయి.

ఆ ఒక్కరోజున ఒక్కొక్కటి రూపాయి ఖరీదుచేసే లడ్డూలు 96 వేలు అమ్ముడయ్యాయి. దేవస్థానం వారు తయారుచేసిన శ్రీ వెంకటేశ్వర స్వామి కేలండర్ల అమ్మకంవల్ల మరొక 14 వేల రూపాయలు ఆదాయం వచ్చింది

జనవరి ఒకటవ తేదీన 30 వేలమంది పైగా భక్తులు దేవాలయంలో స్వామి దర్శనం చేసుకున్నారు.

సంయుక్త సమావేశం ఏర్పాటుకు ఉపాధ్యాయుల విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 6— చాలకాలంగా అపరిష్కృతంగా మిగిలి వున్న అనేక సమస్యలను చర్చించడానికి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వం ప్రతినిధుల సంయుక్త సమావేశాన్ని వెంటనే ఏర్పాటుచేయవలసినదిగా ఇటీవల ముఖ్యమంత్రికి ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. విజయరామరాజు విజ్ఞప్తిచేశారు.

అనేక సమస్యలను చర్చించి అక్కడికక్కడే నిర్ణయాలను తీసుకోవలసి వున్నదని సాంఘిక వాతావరణం విద్యారంగం పురోగతికి నష్టంకలిగిస్తుందని కనుక వెంటనే సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిన ఇటీవల సమావేశంలో ముఖ్యమంత్రి తప్పక పాల్గొనవలసిన ఆయన తమ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

కర్నూలు జిల్లా పరిషత్తు బడ్జెట్‌కు ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, జనవరి 6— కర్నూలుజిల్లా పరిషత్ సభ్యులు గతనెల 31 న జరిగిన పరిషత్తు సర్వసభ్య సమావేశంలో 1973.74 సంవత్సరం సవరించిన బడ్జెట్ పద్దులను 1974-75 వ సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించారు.

సమావేశానికి శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షత వహించారు.

సవరించిన బడ్జెట్ పద్దులలో రు. 90 లక్షల మేరకు ప్రారంభ విల్వ 3 కోట్లకు పైగా ఆదాయం రూ. నాలుగు కోట్లకు పైగా వ్యయము మొత్తం సంవత్సర వ్యయం రు. రెండు కోట్లకు పైగాను. కోటి రూపాయలకు పైగా ముగింపువిల్వను చూపబడినది.

1974—75 బడ్జెట్ అంచనాలలో గత సంవత్సరపు విల్వ మొత్తాన్ని ప్రారంభ విల్వగాను. రూ. రెండు కోట్లకు పైగా ఆదాయం రూ. 82 లక్షలకుపైగా వ్యయం చూపబడినది.

ఈ బడ్జెట్ అంచనాలలో గ్రామీణ పంచాయితీ పరఫరా పథకాల అమలుకు రూ. 28 50 000 ఉన్నత విద్యకు. రూ. 8.15200 వాణిజ్య పంటోత్పత్తి పథకాలకు రూ. 2 38 136 కేటాయించారు.

తొలుత సమావేశ పద్యులు జిల్లా పరిషత్తు పాలన వ్యవహారాలు ఎదురుపు పంచాయితీ మొదలైన వాటిని గురించి సమీక్షించారు. ఈ సమయంలో కొందరు సభ్యులు ఎదురుపు పంచాయితీకి జరిగిన ఎన్నికలు గురించి ఆక్షేపించారు సమితి అధ్యక్షులు శ్రీ జి. నాగలక్ష్మి రెడ్డి తీవ్రంగా సమర్పిస్తూ వీటి పంచాయితీ సక్రమంగా జరగకపోవడానికి కారకులైన వారిని శిక్షించాలని కోరారు.

కోయిలకుంట్ల సమితి అధ్యక్షులు, పరిషత్ వైస్-చైర్మన్ శ్రీ కె. అంకిరెడ్డి ఎదురుపు పంచాయితీకి కాస్త విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు.

సమావేశంలో జరిగిన చర్చలలో శ్రీయుతులు పి. పి. తిమ్మారెడ్డి. కె. మద్దిలేటిరెడ్డి, ఎం. శేషన్న, పుట్టపర్తి సుబ్బారెడ్డి నాగలక్ష్మిరెడ్డి, శ్రీమతి పి. వనుంధరాదేవి పాల్గొంటూ కొన్ని సూచనలు చేశారు.

భద్రాచలంలో ముక్కోటి ఉత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, జనవరి 6— వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా నిన్న వేకువజామున ఇక్కడి వనిత గోదావరి నదీతీరాలలో సుమారు 25 వేల మంది యాత్రికులు స్నానాలు చేశారు

ఆ రాత్రి అంతా వారు భజనలు, వేద పారాయణాదులతో జాగరం చేశారు.

ఉదయం 5-6 గంటలమధ్య ఇక్కడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో వైకుంఠ ద్వారదర్శన వైభవంగా కొనసాగింది.

సాయంత్రం గోదావరీ నదీతీరాలలో శ్రీ స్వామివారి తెప్పోత్సవం జరిగింది.

ముక్కోటి ఉత్సవాల సందర్భంలో ఇక్కడ పెద్దఎత్తున జరిగిన ఏర్పాటును స్థానిక సబ్‌కలెక్టరు పోలీసు అధికారులు తనిఖీచేశారు.

దేవస్థానంలో తెలుగు వాగ్గేయకారుల ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత కచేరీలు, గొప్పలు కొనసాగుతాయి

నల్లగొండజిల్లా రైస్‌మిల్లర్ల సంఘం కార్యవర్గం ఎన్నిక

మిర్యాలగూడెం, జనవరి 6— ఇటీవల నల్లగొండజిల్లా రైస్-ఆయిల్ మిల్లర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం శ్రీటి. గంగాధర్ అధ్యక్షతన నల్లగొండ ఆఫీసు భవనంలో జరిగినది. ఈ కింది మూడు కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు శ్రీ మిలా సత్యనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీ కొండూరు వీరయ్య, కార్యదర్శి శ్రీ పందిరి లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి: శ్రీ రేపాల లింగయ్య, కోశాధికారి: శ్రీ బందారు యెల్లయ్య.

వీరు కాక, ప్రతి తాలూకానుంచి ఇద్దరు ప్రతినిధులను ఎన్నుకొన్నారు.

"విశాఖ సాహితి" సభ్యుల కథల సంకలనం ఆవిష్కరణ

విశాఖపట్నం, జనవరి 6— "విశాఖ సాహితి" నవ్యత ప్రచురణ కథలు సాహితీ సభ్యుల కథాసంకలనాన్ని, సాహితి గౌరవాధ్యక్షులు, ఎం. ఎల్. సి. శ్రీ గణపతిరాజు అచ్యుతరామరాజు ఇక్కడిచిట దగ్గరలో వున్న ముదుసరలోయలో ఇటీవల ఆవిష్కరించారు.

పోర్టు ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ వి. దర్మారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

సాహితి ప్రెసిడెంటు శ్రీ అంగర వెంకట కృష్ణారావు అధ్యక్షత వహించారు.

సంయుక్త కార్యదర్శి శ్రీ నవులూరి వెంకటేశ్వరరావు తొలుత స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ మల్లాప్రగడ రామారావు చివరిలో వందనసమర్పణ చేశారు.

పైరాలో రణాడి, బ్యాడ్మింటన్ పోటీలు

పైరా, జనవరి 6— ఖమ్మం జిల్లా పైరాలో ఎవర్‌గ్రీన్ స్పోర్ట్స్ క్లబ్బు ఆధ్వర్యాన ఏడు, ఎనిమిది, తొమ్మిదవ తేదీలలో అమ్మం. కృష్ణా, నల్లగొండ జిల్లాల స్థాయిలో కబడ్డీ, బాడ్మింటన్ ఆటల పోటీలు జరుగుతాయి.

"ఇందిరా నగర్ హరిజన కాలనీకి ప్రారంభోత్సవం"

కరీంనగర్ సమితి గ్రామంలో మంత్రి శ్రీ చొక్కారావుచే

కరీంనగర్, జనవరి 6—రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు ఇటీవల కరీంనగర్ జిల్లాలో జరిపిన రెండురోజుల పర్యటనలోని రేగులవల్లి గ్రామంలో 16 ఇళ్ళతో నిర్మించిన ఇందిరా నగర్ హరిజన కాలనీకి ప్రారంభోత్సవం చేశారు.

అదే సమితికి చెందిన మన్నుపూర్‌లా గ్రామంలోని పాఠశాలకు కొత్తగా నిర్మించిన తరగతి గదులకు ప్రారంభోత్సవం చేశారు.

మంత్రి శ్రీ చొక్కారావుకు, కరీంనగర్ మునిసిపల్ కౌన్సిల్ పౌర సన్మానం చేసింది, ఆయన జిల్లా పరిషత్ సభ్యుల సమావేశంలో ప్రసంగించారు. మంత్రి వేములవాడను సిద్దిపేట సందర్శించారు.

సిద్దిపేట సమితి కార్యాలయం భవనానికి శంకుస్థాపన చేశారు.

నల్గొండ జిల్లాలో బకాయిల వసూలు

పార్లమెంటు సభ్యుని విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 6—నల్గొండజిల్లాలో అధికారులు, రైతులమధ్య ప్రజాసమక్షం బకాయిలు వసూలుచేయడంలో వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ పార్లమెంట్ మార్క్సిస్టు సభ్యుడు శ్రీ వి. ఎస్. రెడ్డి నిన్న ఒక ప్రకటన చేశారు

ఈ జిల్లాలో గత పది సంవత్సరాలుగా కరవుకు గురిఅవుతున్నందువల, బకాయిల వసూలు ఒక్కసారే చేయక, వాయిదాల పద్ధతిలో వసూలుచేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

కరీంనగర్ జిల్లాకు విద్యుత్ సప్లయి

శాసనసభ్యుని విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 6— కరీంనగర్ జిల్లాలో అధిక వ్యవసాయోత్పత్తి సాధనకు విద్యుత్ లభించడంగా సరఫరా చేయాలని కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ కె. నరసింగరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ మంత్రి శ్రీ జి. రాజారాంకు ఆయన ఒక వినతిపత్రం సమర్పిస్తూ, రామగుండం మంచిగిరాని. ఇటీవలనుంచిగాని వెంటనే 20 మెగావాట్ల విద్యుత్ సప్లయికి వెంటనే ఏర్పాటుచేయాలని ఆయన కోరారు. 36 మెగావాట్లు అవసరంకాగా రామగుండం నుంచి 10 మెగావాట్లు మాత్రమే సప్లయి చేస్తున్నారని ఆయన వివరించారు.

ముఖ్యమంత్రికి ఎస్.జి.టి.ల అభ్యర్థన

హైదరాబాద్, జనవరి 6— ఆంధ్రప్రదేశ్ ఎస్.జి.టి.ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ యు వి ఎస్ కాస్త నాయకత్వాన ఉద్యోగుల ప్రతినిధివర్గం నిన్న ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కలుసుకుని, గతంలో సమ్మె విరమించినపుడు ఇచ్చిన రెండుసార్ల వేతన జీతం అడ్వాన్సు మినహాయింపు లేకుండా, "లీవ్‌నాట్ డ్యూ" మంజూరుచేయాలని, కనీసపక్షంలో తక్కువ జీతాలవారికి అది కష్టాలు కలిగిస్తుందని విన్నవించుకున్నారు.

ఈ విషయం సానుభూతితో పరిశీలిస్తామని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

మునేరు, అలుగేరులపై బ్రిడ్జిల నిర్మాణం

ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, జనవరి 6— మునేరు, అలుగేరులపై రెండు వంతెనల నిర్మాణానికి, బడ్జెట్‌లో ఇందుకు 30లక్షల రూపాయల కేటాయింపును ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు హామీ ఇచ్చారు.

ఎల్లందు, మహబూబాబాద్ తాలూకాల లోని ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ఈ బ్రిడ్జిల నిర్మాణం జరపాలని కోరుతూ ఎల్లందు శాసనసభ్యుడు శ్రీ వంగా సుబ్బారావు సమర్పించిన వినతి పత్రానికి సమాధానమిస్తూ ముఖ్యమంత్రి ఈ హామీ యిచ్చారు.

నంద్యాలలో పిల్లల పార్కుకు ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, జనవరి 6— స్థానిక పురపాలక సంఘం కార్యాలయం ఆవరణంలో పబ్‌కలెక్టరు శ్రీ టి.గోపాలరావు అధ్యక్షతన మొన్న జరిగిన సమావేశంలో పట్టణ పౌరులు ప్రజాకోసం పిల్లల పార్కు నిర్మాణానికి అర్థ లక్ష నిధిని కేటరించడానికి నిర్ణయించి. అందుకు కృషిని పట్టుతున్నారు.

లారీలు, బస్సుల యజమానుల సమావేశం

నంద్యాల, జనవరి 6—స్థానిక కాంగ్రెసు ప్రెసిడెంట్ శ్రీ వి. గోవిందరావు అధ్యక్షతన లారీలు, బస్సుల కాంగ్రెసు యూనియన్ సభ్యులు మొన్న సమావేశమై తమ కష్టనష్టాలను చర్చించారు.

శ్రీయుతులు ఎస్. వి. నబీసాహెబ్ పి. సుబ్బయ్య, కె. అంకన్న, జి. చంద్రశేఖర్, ఎల్. శంకరయ్య, కార్యదర్శి వి సి. సుబ్బారాయుడు చర్చితులు ప్రసంగించారు

హోమియో వైద్యశాల

నంద్యాల, జనవరి 6— స్థానిక హోమియోపతి ప్రమోటర్స్ అసోసియేషన్ వైద్య బృందం ఇచిత వైద్యశాలను ఏర్పాటుచేసి అనేకమంది రోగులకు చికిత్స చేయడమేకాక ఎటణంలోని మురికివాడలలో కొన్నివందలమందికి కలరా, మసూరి, అమ్మవారు మొదలయిన వ్యాధులకొరకు టీకాలను కూడా చేయడాన్ని కొనసాగిస్తూ స్థానిక ఆర్వీకాలేజి ప్రిన్సిపాల్ శ్రీ శివశంకరనారాయణ హోమియోపతి వాయిదాలగా తమ కాలేజీలోని పెద్ద భవనాలను వాడుకోవచ్చునన్నారు.

లయన్సు హోమియోపతి ఉచిత వైద్యశాలకు ప్రొఫెసరు కొత్త ప్రారంభోత్సవం చేశారు

పథకం లయన్సుక్లబ్ ప్రెసిడెంట్ శ్రీ రాజగోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

రాత్రికి క్లబ్‌లో ఏర్పాటుచేసిన పథకాలో ఏర్పాటులకు శాసనసభ్యులు శ్రీ వి వెంకటరెడ్డి క్లబ్బు బహుమతులను ప్రదానంచేశారు శ్రీ అయినూర్యరాజు తదితరులు ప్రసంగించారు.

శ్రీ సి డి రెడ్డి నివేదికను చదివారు. శ్రీ మీసాల పుల్లయ్య వందన సమర్పణం చేశారు.

శ్రీ రామమూర్తినాయుడు స్మారకకమిటీ ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 6— ఇటీవల మృతి చెందిన నగర మాజీ మేయర్ శ్రీ రామమూర్తినాయుడు స్మారక కమిటీ ఏర్పాటుచేయడానికి శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షతన కమిటీ ఏర్పడింది

ఈ కమిటికి శ్రీ కె లక్ష్మీనారాయణ కార్యదర్శి. శ్రీ కాశీరాం కోశాధికారి ఈ కమిటీలో డాక్టరు ఎం. చెన్నారెడ్డి కేంద్ర మంత్రి శ్రీ జి. వెంకటస్వామి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. రామచంద్రారావు కూడా సభ్యులు.

కాకినాడ ఇంజనీరింగ్ విద్యార్థుల సమ్మెవిరమణ

కాకినాడ, జనవరి 6 — కాండ్ విద్యా ట్రెయినింగ్ ఏర్పాటును కోరుతూ దీనిపుడు 28 మంది సమ్మె చేస్తున్న ఇక్కడి ఇంజనీరింగ్‌కాలేజి విద్యార్థులు. బి.టెక్ విద్యార్థులందరినీ ట్రెయినింగ్‌కు పంపడం జరుగుతుందని అధికారులు హామీ యిచ్చినమీదట ఈ నెల రెండున సమ్మె విరమించారు.

విజయనగరంతాలూకాలో కరవు పరిస్థితులు (?)

శిస్తురెమిషన్‌కు రైతు సమావేశం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, జనవరి 6— విజయనగరం తాలూకాలో కరవు పరిస్థితులు ఏర్పడి, ఎండలు పూర్తిగా నష్టపోవడం కారణంగా, శిస్తు రెమిషన్ ఇచ్చి కరవుపనులు ప్రారంభించాలని ఇటీవల ఇక్కడి సమావేశమైన తాలూకా రైతు సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

శ్రీ పి. వీరభద్రరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఋణాలు వసూలు వాయిదావేయాలని, అన్ని గ్రామాలలోను చెరువులు తెరవాలని, కొడ్డు పద్ధతిన ఎకరువులు సప్లయి చేయాలని, పశువుల మేత సప్లయి చేయాలని సమావేశం కోరింది.

సమావేశంలో శాసనసభ్యులు శ్రీ ఎ అప్పన్నదొర, శ్రీ ఎవి. సూర్యనారాయణరాజు, నెల్లిమర్ల ఎంపీపీ సమితి అధ్యక్షులు శ్రీ డి. వి. రామరాజు జిల్లా ఉపాధ్యాయ సమాఖ్య అధ్యక్షులు శ్రీ జయంతి రామలక్ష్మణమూర్తి మున్నగువారు ప్రసంగించారు.

తీర్మానాలను ముఖ్యమంత్రికి, ఇతర మంత్రులకు వెంటనే పంపించడానికి సమావేశం అధ్యక్షునికి అధికారమిచ్చింది.

రాయలసీమలో రోడ్ల అభివృద్ధికి మరిన్ని నిధులు

సూపరింటెండింగ్ ఇంజనీర్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, జనవరి 6— 1972 - 73 లో ఆంధ్రప్రదేశ్‌లో రోడ్ల అభివృద్ధికి కేటాయించిన ఎరికోట్ల రూపాయలలోను ఇప్పటికి 4.4 కోట్లు కేంద్రం విడుదల చేసిందని కర్నూలు సర్కిల్ రోడ్లు, భవనాల సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ హెచ్. రామచంద్రరావు ఇటీవల ఇక్కడ రోటరీ క్లబ్‌లో ప్రసంగిస్తూ చెప్పుకొచ్చారు.

ఇందులో 177 లక్షల రూపాయలు హైదరాబాద్ - బెంగుళూరు జాతీయ రహదారి, ఆంధ్రప్రాంతంలోని 560 కిలోమీటర్ల అభివృద్ధికి మంజూరుచేశారని. అయితే ఇందులో 30 లక్షల రూపాయలు మాత్రం విడుదలయిందని ఆయన చెప్పారు. 1973-74 లో మరొక 78 లక్షలు మంజూరయిందని ఆయన చెప్పారు.

రాయలసీమలో రోడ్ల అభివృద్ధికి వచ్చే ఏడాది ఎక్కువ నిధులు మంజూరుచేయాలని ఆయన కోరారు.

సమావేశానికి శ్రీ కామగిరి రామకృష్ణారావు అధ్యక్షత వహించారు.

శ్రీమతి లలితా రామచంద్రరావు బహుమతులు పంచిపెట్టారు. శ్రీ శ్రీనివాసాచారి వందన సమర్పణ చేశారు.

ప్రత్తి విస్తీర్ణం పెంపుకు శ్రీ ఎస్. ఎస్. ఆచంటవిజ్ఞప్తి

వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ ఎస్ ఎస్. ఆచంట ఎమ్మిగనూరు పరిసర గ్రామాలలోని తోన్న, పాడుగుపేడు, ప్రత్తి పొలాలను ఇటీవల సందర్శించారు.

ప్రత్తి రైతులతో శ్రీ ఆచంట చర్చలు జరిపారు. ప్రత్తి విస్తీర్ణం పదివేల ఎకరాలకు పెంచవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు తగుఏర్పాట్లు చేయవలసిందిగా ఆయన అధికారులను ఆదేశించారు. ప్రత్తి రైతులకు ఋణ సహాయ విషయమై స్టేట్ బ్యాంకు ఏజంటుతో చర్చలు జరిపారు.

తమనాటి వ్యవసాయ క్షేత్రాన్నికూడా శ్రీ ఆచంట సందర్శించారు. వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్, ఇతర అధికారులు ఆయనవెంట వున్నారు

ఎన్. జి. ఓల సమావేశం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇటీవల పెంచిన కరువుభత్యం, ముఖ్యమంత్రి బహుమానంగా యివ్వలేదని, ఫైనాన్స్ కమిషన్ యిచ్చిన 114 కోట్లలోనుంచి యిది యివ్వాలని ఇటీవల ఇక్కడి కర్నూలుజిల్లా ఎన్.జి.ఓ.ల సమావేశంలో ప్రసంగిస్తూ ఆంధ్ర ఎన్ జి ఓ.ల సంఘం అధ్యక్షులు శ్రీ బి.వి. రామకృష్ణారావు పేర్కొన్నారు.

కరువు భత్యాన్ని మూలవేతనంతో కలపాలని, వేతనాలకు సంబంధించి జాతీయ విధానం రూపొందించాలని ఆయన కోరారు. ఉద్యోగులు యిస్తున్న వివరాలను ప్రభుత్వ గృహాలను వాయిదాల పద్ధతిపై కొనుగోలుకు యిస్తామని శ్రీ రామకృష్ణారావు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

శ్రీ కరుణాకరన్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

కర్నూలు జిల్లా ఎన్. జి. ఓ ల సంఘం అధ్యక్షులు శ్రీ వి రాజారెడ్డి ప్రసంగిస్తూ తమ సంఘం అధ్యక్షులు శ్రీ బి. వి. రామకృష్ణారావును తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవాలని కోరారు.

శ్రీ డి ఎస్. నాయుడు, శ్రీ కాళీ విశ్వనాథం మాట్లాడారు శ్రీ నరసింహారావు వందన సమర్పణ చేశారు

ప్రాంతీయ సంఘాలకునిధులు: శ్రీ సూర్యప్రకాశరెడ్డి విజ్ఞప్తి

ప్రాంతీయ అభివృద్ధి సంఘాలకు ప్రణాళికేతర సహాయం తగినంత కేటాయింపు లేకుండా చెర్మన్‌లకు క్యాబినెట్ మంత్రి హోదాలు కల్పించినంత మాత్రాన ప్రయోజనం లేదని శాసనమండలి సభ్యుడు శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి ఇటీవల పేర్కొన్నారు

పత్రికా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ. కేంద్ర సహాయం గురించి ఇంతవరకు ఏ విధమైన పురోగతి కనిపించడం లేదని ఆయన అన్నారు. అసంపూర్తిగా వున్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రణాళికేతర సహాయం కేంద్రం ఇవ్వాలని ఆయన కోరారు.

రాయలసీమబోర్డు ప్రథమ కర్తవ్యంగా, రాయలసీమ ప్రాంతంలో జలితాలు, తుంగభద్ర జలాల అన్వేషణకుసర్వేజరపాలని శ్రీసూర

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతకు సమగ్ర కృషి

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ ఉద్బోధ

పురులియా, (పశ్చిమ బెంగాల్) జనవరి 6— గ్రామీణ ప్రజల ఆర్థిక పురోభివృద్ధికి మరింత ప్రాధాన్యత నిస్తూ నవీన భారతదేశాన్ని నిర్మించవలసిందని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ప్రజలకు వుద్బోధించారు

ఇక్కడికి 60 కిలోమీటర్ల దూరంలో దాగ్‌మండీగ్రామంవద్ద రైతుల సహకార సంస్థ పౌకదానిని ప్రారంభిస్తూ శ్రీ చవాన్ చేదరైతులకు బ్యాంకుల నుంచి వరవతి సౌకర్యాలు కల్పించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పెంపొందించడానికి అన్ని రకాలుగా కృషిచేయాలని అన్నారు.

బ్యాంకుల జాతీయకరణ తరువాత గ్రామాలలోని ప్రజలకు ఋణసౌకర్యాలు, తదితర వ్యవసాయ సంబంధమైన సౌకర్యాలు కల్పించబడేలా చూడడం తమ విధి అని, అందు నిమిత్తం వ్యవసాయోత్పత్తులతో ఒక సమగ్ర ప్రణాళిక అవసరమని ఆయన అన్నారు.

బ్యాంకులకు కొత్త నిర్దేశిక సూత్రాలు

కలకత్తా, జనవరి 6—దేశంలోని ఆర్థిక సంస్థలకు కొత్త బాధ్యతలను అప్పగించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, వాటికి కొత్త నిర్దేశిక సూత్రాలను ఏర్పరచవచ్చునని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ఇక్కడ చెప్పారు.

వినిమయదారుల గోష్ఠిలో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ అన్నిప్రమాదానికి ఆహుతి అయిన సెంట్రల్‌బ్యాంకి ఖాతాదారులతో వ్యవహరించడానికి ఏ రకమైన చర్యలు గైకొనాలన్నది బ్యాంకి చైర్మన్ చూడగలరని శ్రీ చవాన్ అన్నారు.

ఇటువంటి సంఘటనలతో రికార్డులు దగ్ధంకాకుండా నిరోధించడానికి జాతీయ బ్యాంకులు ఏమైన ముందుజాగ్రత్త చర్యలు తీసుకొనబడున్నవా అని ప్రశ్నించగా, బొంబాయిలో ఇటీవల స్టేట్‌బ్యాంకి ఆఫీసులో అగ్నిప్రమాదం తరువాత ఒక కమిటీ కొన్ని సిఫారసులను చేసిందని ఆయన చెప్పారు.

రైల్వే ఉద్యోగులకు బహుమతుల పథకం

న్యూఢిల్లీ, జనవరి 6 — రైల్వేలలో ఏ విభాగంలోనైనా, అభివృద్ధికి దోహదం జరిగేందుకు అనువైన సూచనలు చేసే ఉద్యోగులకు రైల్వే యాజమాన్యం బహుమతులు ఇస్తున్నది.

ఈ బహుమతుల పథకంక్రింద నగదు, ప్రశంసాపత్రాలు, పతకాలు ఇస్తారు.

ఈ సంవత్సరం మొదటి మూడు నెలలలోను 28 మంది రైల్వే ఉద్యోగులు ఈ విధంగా బహుమతులు పొందారు. మొత్తం 74 సూచనలు ఈ కాలంలో అందాయి.

ఈ పథకం క్రింద జోనల్ మేనేజర్లు రెండువేల రూపాయల వరకు నగదు బహుమతి ఇవ్వవచ్చు. ఇంతకుమించిన మొత్తం అయినట్లయితే రైల్వేబోర్డు మంజూరు అవసరం అవుతుంది.

ఆకాశవాణి

మంగళవారం జనవరి 8

విజయవాడ

ఉ॥ 7-15 జి.ఎస్. బాలసుబ్రహ్మణ్యం. 8-30 చల్లా కృష్ణమూర్తిశాస్త్రి : వయొలిన్. మా॥ 11-45 చిత్రతరంగిణి 1-30 కన్యాశుల్కంలో మధురవాణి పాత్ర-ప్రసంగం : వి. లక్ష్మీదేవి. సా॥ 8-35 పాల్లపెంటలో నేడు. 9-15 స్పాట్ లైట్. 10-00 ఎ. నారాయణ అయ్యర్ : గోటువాద్యం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-15 మందా వసంత. 7-45 చిత్ర సీమ. సా॥ 7-15 తొన్న వింటలో కలువు మొక్కలు: రసాయనిక మందుల వాడకం: డి. వి. నరసింహారావుతో పరిడియం. 7-45 చిత్రమాలిక. 8-00 పాపులు-పాములు-నాటిక: పి. ఎస్. రావు. 9-15 లలిత సంగీతం : పెద్దన్న-వసంత. పి. బి. శ్రీనివాస్-జానకి. బి. జనమేశ్వర్-వరళ. 9-30 రాజేంద్రప్రసాద్ స్మారకోపన్యాసం. 9-45 పిల్మ్‌ట్యూన్లు.

హైదరాబాద్—బి

ఉ॥ 9-00 శంకరరావు : సితార్. మా॥ 1-45 వాద్య సంగీత్. 2-00 పిల్మిగానే. సా॥ 5-30 కర్ణాటక సంగీతం. 5-45 చిత్ర సీమ. 6-10 రంగుల తెర. 7-50 క్రీడా లోకం. 8-25 మోహబాయి కుర్తీకర్ ఎలాపట్ హుస్సేన్‌ఖాన్.

మద్రాసు—ఎ

ఉ॥ 6-35 శీర్కాళి ఎస్. గోవింద రాజన్. 7-25 ఎం. ఎస్. సుబ్రహ్మణ్యం. తంగం గోపాలన్. 7-45 త్రివేంద్రం ఆర్ ఎస్. మణి : గాత్రం. వి. త్యాగరాజన్ : వయొలిన్. సుబీంద్రంకృష్ణన్: పృదంగం. మా॥ 12-04 జాసిమ్మా దేవిడ్ : గాత్రం. 12-50 కె ఎస్. నారాయణస్వామి. వి. కె. నారాయణమీనన్. 1-30 చిత్రగానం. సా॥ 5-04 పూవనూర్ ఎస్. రామమూర్తి : గాత్రం. 7-00 చిత్రగానం. 8-04 రాగం. తానం. పల్లవి: ముదికొండన్ వెంకట్రామ అయ్యర్. 8-45 ఆంగ్లంలో ప్రసంగం.

చౌకగా యురేనియం తయారుచేసే విధానం

అమెరికన్ శాస్త్రవేత్తల కృషి

వాషింగ్టన్, జనవరి 6— అణ్వాయుధాలు, విద్యుత్ కేంద్రాలకు వినియోగించే యురేనియం సులభంగా, చౌకగా తయారు చేసే విప్లవాత్మకమైన లేజర్ విధానాన్ని రూపొందించడానికి అణుశక్తి సంఘం శాస్త్రవేత్తలు కృషిచేస్తున్నారు.

ముడి యురేనియంనుంచి ప్రయోజనకరమైన యురేనియం-235 యు-238 వేరు చేయడం ఇంతవరకు క్లిష్టంగా, వ్యయంతో కూడినదనిగా వుంటున్నది.

పదిలక్షల విలువైన వెదురు పట్టివేత

అక్రమంగా సేకరించి రవాణా చేయ ప్రయత్నిస్తుండగా

త్రిచూర్, జనవరి 6— పెరియారం అడవులలో అక్రమంగా సేకరించినట్టు చెప్పబడుతున్న పది లక్షల రూపాయల విలువగల వెదురు అటవీశాఖ అధికారులు నిన్న ఇక్కడ పట్టివేశారు.

అడవిలోని వివిధ ప్రాంతాలలో వెదురును రవాణాకు వీలుగా తయారుచేసివుందారని తెలుస్తున్నది. పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆనందము లేనిదే జీవితము లేదు

జీవితానందము అనుభవించలేనివారు మాయొక్క 23 సంవత్సరముల అనుభవముతో తయారు చేసిన మందులను వాడి జీవిత సంపూర్ణ ఆనందము అనుభవించండి. నరముల బలహీనత అమెరికన్ మిషనరీలద్వారా బాగుచేయబడును.

డా॥ రాయ్ గుప్త రోగములు

రాయ్ మెడికల్ హాల్

నివారణ వివరములు. గాంధీనగరం-విజయవాడ-3 ఫోన్: 74658

సంప్రదించు వేళలు : ఉ॥ 8-00నుండి రాత్రి 9-30వరకు

[ఆదివారం కూడా ఆస్పత్రి పనిచేయును]

డిమెక్రాన్ 100 నువాన్ 100 ఇసిలలో మీ వరి పంటను రక్షించండి



డిమెక్రాన్ 100

డిమెక్రాన్ 100 వృక్ష కణములలోనికి వ్యాపించు కీటక సంహారక ఔషధము. వర్షము వలన కొట్టుకొనిపోదు. చేపలకు హాని కలుగజేయదు. విమానముల ద్వారాను, చేతి పంపులతో పిచికారి చేయుటయందు విస్తారముగా ఉపయోగించబడుచున్నది.

నువాన్ 100

నువాన్ ఆకు తిను పురుగులపై శక్తివంతముగా పనిచేయు కీటక సంహారక ఔషధము.

సీబా ఆఫ్ ఇండియా లిమిటెడ్

ఎగ్రోకెమికల్స్ డివిజన్,

పోస్ట్ బాక్స్ నం. 11014, బొంబాయి-20 (బి ఆర్)

సీబా

నివారించుటకన్న వారించుట మేలు

లభించే స్థలం:

1 మెస్సర్స్ క్రిషి కెమికల్ ఏజెన్సీస్, 8-24-24, మెయిన్ రోడ్, రాజమండ్రి.

2 మెస్సర్స్ శ్రీ రాజేశ్వరి ట్రేడర్స్, 27-23-238, గోపాలరెడ్డిరోడ్, విజయవాడ. బ్రాంచి : భీమవరం.

3 మెస్సర్స్ రేబా కార్పొరేషన్, 5-9-31/1, బషీర్‌బాగ్, హైదరాబాద్.

4 మెస్సర్స్ టి. జి. లక్ష్మయ్యశెట్టి, ఆదోని.

5 మెస్సర్స్ జయ కెమికల్స్, 24-11-63, పట్నం బజార్, గుంటూరు.

Dimecron 100 Nuvan 100 EC

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-10, Editor : Narla Venkateswara Rao

ఈ నెల 15 వ తేదీన పని నిలుపుదల

దేశవ్యాప్తంగా కాలేజి టీచర్ల నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 6—వేతనాల పెంపు, ఉద్యోగాల భద్రత, కనీసాల యూజమాన్యంలో ప్రజాస్వామ్య పద్ధతులు, తదితర కోర్కెల గురించి ఈ నెల 15 వ తేదీన దేశమంతటా గల యూనివర్సిటీ, కాలేజి టీచర్లు పని నిలుపుదల చేస్తారు.

యూనివర్సిటీ కాలేజీ టీచర్ల సంఘం అఖిల భారత సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ అమియదాస్ గుప్త నిన్న ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, జనవరి 15 తర్వాత కూడా తమ కోర్కెలు అంగీకరించని పక్షంలో బడ్జెట్ సమావేశం సందర్భంగా పార్లమెంటుకు, సామూహిక ప్రదర్శన నిర్వహించగలమన్నారు.

విశ్వవిద్యాలయాల గ్రాంట్ల కమిషన్ 1973 ఏప్రిల్‌లో చేసిన సిఫారసులను అంగీకరించాలని శ్రీ గుప్తా కోరారు. ఆ సిఫారసులలో టీచర్లకు 700-1600 రూపాయల వేతనాలను సూచించారు.

విదేశాలలో వేలాది యోగాశ్రమాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6 — ఇంగ్లండ్ బెల్జియం-ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, హాలాండ్, జర్మనీ, డెన్మార్క్ మొదలైన దేశాలలో సుమారు రెండువేల యోగాశ్రమాలున్నట్టు తెలుస్తున్నది.

ఎతిదేశానికి విడిగా కార్యదర్శివుంటారు. దేశంలోని వివిధ ఆశ్రమాల కార్యకలాపాలను ఆయన సమన్వయం చేస్తారు. ప్రతి దేశం ఒక ఫెడరేషన్‌గా ఏర్పడి, ఈ ఫెడరేషన్‌లు అన్నీ కలిసి ఒక కాన్ఫెడరేషన్‌గా ఏర్పడ్డాయి. ఈ కాన్ఫెడరేషన్‌కు శ్రీ ఎ. ఆర్. హాగ్ ప్రధాన కార్యదర్శి.

శ్రీ హాగ్, ఆయన భార్య, కుమార్తె శ్రీ ఆండ్రేవాన్ పైన్‌టెక్‌తో కలిసి స్విట్జర్లాండ్‌నుంచి ఇక్కడకు వచ్చారు.

వీరు పతంజలి యోగ పరిశోధనా సంస్థ అధ్యక్షులు డాక్టర్ జి. ఎస్. పేల్కోపేకు అతిథులుగా వచ్చారు.

వీరు ఇక్కడ వున్న నాలుగు రోజులలోను వంగడంలో నవీన పారిశ్రామిక శాస్త్రాల ప్రాశస్త్యాన్ని వెలికితీయడం, వంగ్మయం, దర్శన, ఆయుర్వేద వ్యాధి నిర్ణయ విధానం మొదలగు విషయాలపై పంక్తి జరుపుతున్న కృషిని పరిశీలించారు. ఈ కృషిని వీరు ప్రస్తుతించారు.

ఢిల్లీ జూనియర్ డాక్టర్ల సమస్యలపై నిర్దిష్టమైన చర్యలు

ఆరోగ్యమంత్రికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 6— ఢిల్లీ అమలు అధికారులు, డాక్టర్ల మధ్య సత్సంబంధాలు నెలకొల్పేందుకు హామీలుగాకుండా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవలసిందిగా ఢిల్లీ జూనియర్ డాక్టర్ల సమాఖ్య కేంద్రఆరోగ్యశాఖ మంత్రిని కోరింది.

సమాఖ్య, డాక్టర్ల ఇబ్బందులను మంత్రికి లేఖలో వివరిస్తూ, ప్రస్తుతం అధికారులకు, వైద్యులకు మధ్య వున్న విభేదాలను తొలగించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషివల్ల దీర్ఘకాలంగా నిర్లక్ష్యం చేసిన వైద్య, ఆరోగ్య సర్వీసులలో పరిస్థితి మెరుగుకాగలదని పేర్కొన్నది.

శ్రీ నారాయణ్ ప్రసాద్ జైన్ మరణం

బొంబాయి, జనవరి 6— ప్రముఖ హిందీ రచయిత శ్రీ నారాయణ్ ప్రసాద్ జైన్ మొన్న ఇక్కడ ఆయన గృహంలో మరణించారు. ఆయన వయస్సు 85 సంవత్సరాలు. బ్రహ్మచారి అయిన శ్రీ జైన్‌కు 95 సంవత్సరాల వృద్ధమాత వున్నారు.

నేడే ఆఖరి రోజు

ఫోన్ నెం. : 72580

న్యూ గ్రాండ్ సర్కస్

విజయవాడ-జింఖానా గ్రౌండ్స్‌లో రోజూ 2 ఆటలు

సా॥ 6-30, రా॥ 9-30 గంటలకు

నాలుగు ఏనుగులు 'నవ్వూత' చేయుట ఒక వింత ప్రదర్శన

10-1-74 నుండి

మచిలీపట్నంలో గొప్ప ప్రారంభం

కనీ, ఆదివారములు మ్యాటినీ కలదు

SUVARNA



గ్రూప్ : SUPERWAYS ROADBUILD

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్‌వర్క్స్ (ఆర్ & బి) డిపార్టుమెంటు

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. (ఆర్ & బి) నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

నెం. 13/73-74. **చిట్ టెండరు నోటీసు** తేది : 27-12-73

దిగువ తెలియపర్చబడిన ఎలక్ట్రికల్ మరియు సివిల్ పనులకు లంపసం కంట్రాక్టు పద్ధతిపై సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. (ఆర్ & బి) నెల్లూరు సర్కిల్, నెల్లూరు వారిచే వారి ఆఫీసునందు 30-1-1974 తేదీ మధ్యాహ్నం గం॥ 3-00 లు (IST) వరకు తీసుకోబడి తిరిగి అదేరోజు మధ్యాహ్నం గం॥ 3-30 (IST) కు సూపరింటెండింగ్ ఇంజనీర్ లేదా వారిచే కమిటులైనవారిచే తెరువబడును.

వ. నెం.	పని యొక్క పేరు	సంబంధించిన ఇ. ఈ. డి. డబ్ల్యు. (ఆర్ & బి)	నెల్లూరు పట్టణ టెండర్ ఫారం ఇచ్చే రోజు	నిర్మాణపు డిపాజిట్	పని పూర్తి చేయుటకు నిర్ణయించబడిన కాలము	పని టెండరు షెడ్యూలు మరియు కంట్రాక్టర్ యొక్క అర్హత
1	2	3	4	5	6	7
1.	ఒంగోలులోని ఆనిసెట్ ప్రైవేటు ఇండస్ట్రియల్ ఎస్టేటులో విథి లైట్లు ఏర్పాటు	స్పెషల్ బిల్డింగ్స్ ఒంగోలు	రు. 30-00	రు. 750	2 మాసములు	క్లాసు I&II ఎలక్ట్రికల్ కంట్రాక్టర్లు మరియు ప్రభుత్వ పెండినపంస్థలు
2.	ఆకు తవురం-వంపనేడు రోడ్డు కి.మీ 202.00 నుంచి 225.00 వరకు ప్రత్యేక రిపేర్లు	బత్తూరు	72-10	7350	12 మాసములు	క్లాసు I నుంచి III
3.	నాయుడు పేట-రావూర్ రోడ్డు కి. మీ. 58.00 నుంచి 65.00 వరకు	నెల్లూరు	-డిటో-	8300	-డిటో-	-డిటో-
4.	గూడూరు-దుగ్గరాజపట్నం రోడ్ కి.మీ. 23.40 నుంచి 28.20 వరకు ప్రత్యేక రిపేర్లు	-డిటో-	-డిటో-	4630	6 మాసములు	-డిటో-
5.	పుతలపేట-నాయుడుపేట రోడ్ కి.మీ. 113.00 నుంచి 117.00 వరకు ప్రత్యేక రిపేర్లు	-డిటో-	-డిటో-	3370	9 మాసములు	-డిటో-
6.	నెల్లూరు-బళ్ళారి-బొంబాయిరోడ్ కి. మీ. 6.00 నుంచి 8.00 వరకు ప్రత్యేక రిపేర్లు	-డిటో-	-డిటో-	3200	-డిటో-	-డిటో-
7.	-డిటో- కి. మీ. 18.00 నుంచి 22.00వరకు	-డిటో-	-డిటో-	3000	-డిటో-	-డిటో-
8.	-డిటో- కి. మీ. 22.00 నుంచి 27.00 వరకు	-డిటో-	-డిటో-	3000	-డిటో-	-డిటో-
9.	-డిటో- కి. మీ. 50.40 నుంచి 55.00 వరకు	-డిటో-	-డిటో-	3000	-డిటో-	-డిటో-
10.	-డిటో- కి. మీ. 55.00 నుంచి 60.00 వరకు	-డిటో-	-డిటో-	3000	-డిటో-	-డిటో-

ప్రతి పనికి ఎదురుగా తెలియపర్చబడిన పేట్నాటాక్స్‌తో కలుపుకొని టెండరు షెడ్యూలు ఖరీదు గవర్నమెంటు ట్రెజరీ దేనిలోనైనా "P. W III O. R." హెడ్‌కు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారిపేర చెల్లించాలి. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోనూ వాపసు ఇవ్వబడదు.

టెండరు షెడ్యూళ్ల ఖరీదు తలాసులతోపాటు, టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ 21-1-1974 అయివున్నది.

టెండరు షెడ్యూళ్ళ ఖరీదు యొక్క తలాసులు జతపరచి పంపిన దరఖాస్తులు మరియు టెండరు షెడ్యూళ్లు ఇచ్చుటకు ఆఖరు తేదీ అయిన 21-1-1974 న సాయంత్రం గం॥ 5-00 ల తర్వాత చేరిన దరఖాస్తులు అంగీకరించబడవు.

టెండరు డాక్యుమెంట్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. (ఆర్ & బి) నెల్లూరు సర్కిల్, నెల్లూరు వారి కార్యాలయము నుండి 23-1-74 నుంచి 25-1-74 వరకు వారి కార్యాలయము నుండి పనిచేయు రోజులలో కార్యాలయము పనిగంటలలో పొందవచ్చును. టెండరు షెడ్యూళ్లు, రిజిస్టర్డు కంట్రాక్టర్లకు మాత్రమే. వారి రిజిస్ట్రేషన్ దాఖలా దాఖలు చేసిన నమ్మట మాత్రమే ఇవ్వబడును. టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు.

ఎర్నెస్టుమనీ డిపాజిట్ సొమ్ము ట్రెజరీలో గాని లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని తలాసు దూపములో "Revenue Deposits" హెడ్ క్రింద పంపబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. (ఆర్ & బి) వారికి చెల్లించాలి. అవసరమని భావించినపుడు అదనపు సెక్యూరిటీ వసూలు చేయబడును. ఎర్నెస్టుమనీ డిపాజిట్ లేని టెండర్లు తిరస్కరించబడును.

అన్ని అయిటములకు టెండరుదారులు వారిరేట్లు అక్షరములు మరియు అంకెలలోను రెండింటిలో తెలియపర్చాలి. మరియు ప్రతి అయిటమునకు రేటు తెలియపరచి ప్రతి పేజీ చివరన మొత్తములు తెలియపర్చవలయును.

తగిన ఇన్‌కంటాక్సు అధికారులనుండి పొందిన ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ మరియు వెరిఫికేషన్ సర్టిఫికెట్టులు టెండర్లకు జతపరిచి పంపాలి.

ఏ కారణములు చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించు అధికారము సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. (ఆర్ & బి) వారు ఉంచుకొని వున్నారు.

సయ్యద్ బాదషా మొహియుద్దీన్,

సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. (ఆర్ & బి),

నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

నోటిఫికేషన్

క్వాలిఫైడ్ లేడీ హెల్త్ విజిటర్లకు మాత్రమే

ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాద్ మరియు కింగ్ జార్జి హాస్పిటల్, విశాఖపట్టణములలో 2 (రెండు) సంవత్సరముల — జనరల్ నర్సింగ్ ట్రెయినింగ్ కొరకు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ డిపార్టుమెంటుచే 1962 సంవత్సరములో లేదా అందు ముందు ఓయమితులైన "క్వాలిఫైడ్ హెల్త్ విజిటర్స్" నుండి దిగువ తెలియపర్చిన ప్రోఫార్మాలో దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తుచేయువారు మెట్రిక్యులేట్ / యస్. యస్. యల్. సి. / హెచ్. యస్. సి. లేదా దానికి సమానమైనది అయివుండాలి.

దరఖాస్తులు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ & హెల్త్ సర్వీసెస్ (మెటర్నిటీ & చైల్డ్ హెల్త్). ఆఫీసు ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ సర్వీసెస్, సుల్తానుబజార్, వారికి డిస్ట్రిక్టు మెడికల్ హెల్త్ ఆఫీసర్ లేదా సంబంధించిన అధికారి ద్వారా 15-1-1974 తేదీ వారికి లేదా ఆ లోపుగాని అందునట్లు పంపవలయును.

ప్రోఫార్మా

1-2-1974 నుండి 2 (రెండు) సంవత్సరములు జనరల్ నర్సింగ్‌లో ట్రెయినింగ్‌కు వెళ్ళేందుకు క్వాలిఫైడ్ హెల్త్ విజిటర్ల యొక్క సమ్మతి కొరకు ప్రోఫార్మా.

1. హెల్త్ విజిటర్ పేరు :
2. పుట్టిన తేదీ: (క్రీ. శ.) :
3. అర్హతలు : యస్.యస్.ఎల్.సి., హెచ్. ఎస్. సి. లేదా మెట్రిక్ పాసైనా, పాసైనదో వాని సర్టిఫికెట్ యొక్క అటెస్టెడ్ కాపీ జతపరచవలయును.
4. (i) హెల్త్ విజిటర్ ట్రెయినింగ్ పాసైనారా:
   (ii) హెల్త్ విజిటర్ ట్రెయినింగ్ తదిపిన హెల్త్ స్కూలు పేరు మరియు పాసైన సమయము మరియు సంవత్సరం.
5. హెల్త్ విజిటర్ ట్రెయినింగ్ పాసైన తర్వాత హెల్త్ విజిటర్ కాటగిరీలో నియమింపబడిన తేదీ.
6. డిప్యుటేషన్‌పై రెండు సంవత్సరములకు జనరల్ నర్సింగ్‌లో ట్రెయినింగ్‌కు ఇవ్వబడినారా.
   (i) ఇవ్వబడినచో, ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాద్ లేక కింగ్‌జార్జి హాస్పిటల్, విశాఖపట్టణం లేదా రెంటిలో ఏదైనా-వీటిలో ఏది కోరుతున్నారు?
7. హెల్త్ విజిటర్ ఏ అధికారి క్రింద పని చేయుచున్నదీ ఆ అధికారి యొక్క కాన్ఫిడెన్షియల్ రిమార్కులు

ఆఫీసు స్టాంపు

తేదీ

హెల్త్ విజిటర్ సంతకం,

పార్వార్డింగ్ ఆఫీసర్ యొక్క సంతకం మరియు హోదా.

పెద్దక్షరాలలో పేరు.....

తేదీ :